# మన తొలివెలుగు

RNI: TGBIL/26/A2289

తెలుగు దినపత్రిక

www.manatolivelugu.in

CEO & Chief Editor : Vanga Nagaraj Reddy (Raju)

హైదరాబాద్ | మంగళవారం 16 జూన్ 2026 | సంపుటి : 1 | సంచిక : 15 | పేజీలు : 8 | వెల : 2/-


## భారత ఆర్థికవ్యవస్థ సంతృప్తికరంగానే ఉంది.. అయితే.. : నిర్మలా సీతారామన్

భారత ఆర్థికవ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టంచేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026' లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. 'మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి' అని అన్నారు. కేవలం ఆర్థికవృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు.



## ఇజ్రాయెల్‌కు మోదీ సర్కార్ బ్లైండ్ సపోర్ట్

- విదేశాంగ విధానంలో సమతుల్యత అవసరం: కాంగ్రెస్
- అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందాన్ని స్వాగతించిన కాంగ్రెస్
- పాకిస్థాన్ అంతర్జాతీయ స్థాయిలో ప్రభావం పెంచుకుందని జైరాం రమేశ్ వ్యాఖ్య

# పశ్చిమాసియాలో శాంతికి మార్గం

- అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ
- అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరినట్టు ప్రకటన
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెర దించేందుకు అవగాహన
- హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నట్టు ప్రకటించిన ట్రంప్
- ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ.. శాంతి నెలకొనాలని ఆకాంక్ష



హైదరాబాద్

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు ముగింపు పలికే దిశగా అమెరికా, ఇరాన్‌లు ఒక అంగీకారానికి రావడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఘర్షణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా అనేక దేశాల్లో ప్రాణనష్టం సంభవించిందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వాల పునరుద్ధరణకు ఈ పరిణామం కీలకంగా మారుతుందని తెలిపారు. ముఖ్యంగా అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్య కార్యకలాపాలకు భరోసా - మిగతా3లో



## భారత అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రం

- లాంగ్ రేంజ్ క్రూయిజ్ క్షిపణి పరీక్ష సక్సెస్
- లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ
- ఒడిశాలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ ప్రయోగం
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి రూపకల్పన
- భారత సుదూర లక్ష్య ఛేదన సామర్థ్యం పెరిగిందని వెల్లడి
- డీఆర్‌డీఓ బృందాన్ని అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## తుదిదశలో అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

- ఏఏఐబీ నివేదిక కోసమే ఎదురుచూస్తున్నాం
- ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనపై స్పందించిన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఈ దురఘటనకు సంబంధించిన దర్యాప్తు తుదిదశలో ఉందని వెల్లడి






## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి

- జయపురలో ఆందోళన చేస్తుండగా దాడి చేసిన గుర్తుతెలియని వ్యక్తులు
- అభిజిత్ దీప్కే చెంపపై కొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు
- అభిజిత్ దీప్కేపై దాడి చేసిన వారిని చితకబాదిన కాక్రోచ్ పార్టీ కార్యకర్తలు

# కిషన్‌రెడ్డి వల్లే మెట్రోకు ఇబ్బందులు




- కిషన్‌రెడ్డి వల్లే మెట్రో సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బందులు
- ఎలాంటి గ్యారెంటీ లేకుండా అప్పుగా ఇచ్చారు
- హైదరాబాద్‌కు అంతర్జాతీయ సౌకర్యాలతో రవాణా సదుపాయం ఉండాలనే మెట్రో రైలు నిర్మాణం రూ.15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం రూ.22 వేల కోట్లకు పెరిగిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ సౌకర్యాలతో రవాణా సదుపాయం ఉండాలనే ఆలోచనతో గతంలో దేశంలోనే కీలకమైన హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణం గురించి చర్చ జరిగిందని గుర్తు చేశారు. రూ.15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం రూ.22 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందుగా ఉన్నాయని పేర్కొన్నారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని, ప్రతి ఏడాది రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్‌అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఎల్‌అండ్‌టీ ఒప్పుకోలేదని వివరించారు. రూ.30 వేల కోట్ల ఎల్‌అండ్‌టీ ఆస్తులను రూ.15 వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని - మిగతా3లో

### అమరవీరులను గుర్తించేందుకు

# 12 సంవత్సరాలు సరిపోలేదా?

- తెలంగాణ ఏర్పాటుపై మరోసారి స్పందించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్
- ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వెలిబుచ్చానని స్పష్టం
- తెలంగాణలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని నేతలకు హామీ



హైదరాబాద్

తెలంగాణ ఏర్పాటుకు ఏనాడూ జనసేన అడ్డు చెప్పలేదని ఆ పార్టీ అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వెలిబుచ్చానని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని విభజించిన నాటి నుంచి ఇవాళ్టికి కాంగ్రెస్ ధోరణి మారలేదని, కాంగ్రెస్ విభజన తీరు అసంతృప్తిని, అశాంతిని సృష్టించిందని పేర్కొన్నారు. ఢిల్లీలో పార్టీ నేతలతో - మిగతా3లో



## కేవలం వ్యవస్థ వైఫల్యం కాదు

- కోట్ల మంది యువత కలలపై జరిగిన దాడి'
- పేపర్ లీకేజీపై రాహుల్ గాంధీ
- 'విద్యార్థులు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదు
- పైగా కలలు కన్నందుకు శిక్ష పడుతోంది'
- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- మరోవైపు నీట్ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్న ఎన్‌టీఏ

# నిండుకుంటున్న సింగరేణి బొగ్గు నిల్వలు

- కేంద్ర విద్యుత్ మండలి తాజా నివేదిక
- రాష్ట్రంలో అందుబాటులో లేని కనీస నిల్వలు
- నెలవారీ వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టడం ఆపేసిన సింగరేణి
- బొగ్గు నిల్వలు కనీస స్థాయికన్నా దారుణంగా పడిపోయాయని కేంద్ర విద్యుత్ మండలి రిపోర్ట్



హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావం, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినంత బొగ్గు థర్మల్ ప్లాంట్లకు సరఫరా కావడం లేదు. తెలంగాణ, ఏపీ, గుజరాత్, పలు ఇతర రాష్ట్రాల థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు కనీస స్థాయికన్నా దారుణంగా పడిపోయాయని కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) తాజా నివేదికలో స్పష్టం చేసింది. జూన్ 13 నాటికి తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ(జెన్‌కో) ప్లాంట్లలో ఉండాల్సిన కనీస నిల్వ 25.54 లక్షల టన్ను(ఎల్‌టీ)లకు గాను 24 శాతం (6.09 ఎల్‌టీ) మాత్రమే ఉంది. ఏపీ జెన్‌కో ప్లాంట్లలో ఉండాల్సిన కనీస నిల్వ 18.20 ఎల్‌టీ ఉండాలి. కానీ 20 శాతం అంటే - మిగతా3లో

# పశ్చిమాసియాలో శాంతికి మార్గం..

-మొదటిపేజీ తరువాయి

కల్పించడంలో ఇది సానుకూల ఫలితాలు ఇస్తుందని భారత్ విశ్వసిస్తోందన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక అంతరాయానికి కారణమై, అనేక దేశాల్లో ప్రాణనష్టానికి దారితీసిన పశ్చిమ ఆసియాలోని సంఘర్షణను ముగించడానికి అమెరికా, ఇరాన్‌ల మధ్య కుదిరిన అవగాహనను స్వాగతిస్తున్నాం. ఈ అవగాహన అమలు ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, నౌకాయాన, వాణిజ్య స్వేచ్ఛను నిర్ధారించడానికి సహాయపడుతుందని భారతదేశం ఆశిస్తోంది. మిగిలిన సమస్యలపై చర్చలు జరిగి, ఒక సుస్థిరమైన తుది ఒప్పందానికి రావాలని మేం ఎదురుచూస్తున్నాం."



### హర్మూజ్‌ను తిరిగి తెరిచే మార్గం

ఇదిలా ఉండగా వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కీలక దౌత్యపరమైన ఒప్పందాన్ని ఆదివారం ప్రకటించారు. ఈ ఒప్పందం పశ్చిమాసియాకు శాంతి, భద్రతలను తీసుకురావడంతో పాటు ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి మార్గం సుగమం చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లను ప్రారంభించండి. చమురు ప్రవహించనివ్వండి" అంటూ ట్రూత్ సోషల్ వేదికగా ఆయన వ్యాఖ్యానించారు.

### తుది ఒప్పందం కోసం 60 రోజుల చర్చలు

ఈ ప్రకటన అనంతరం ఇరాన్ న్యాయ, అంతర్జాతీయ వ్యవహారాల ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది కూడా శాంతి ఒప్పందాన్ని ధ్రువీకరించారు. శత్రుత్వాలకు ముగింపు పలకడం, ఆర్థిక ఆంక్షలను ఎత్తివేయడం, ఇరాన్‌కు చెందిన ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాల అమలుపై స్పష్టత వచ్చిన తర్వాతే తుది ఒప్పందం కోసం 60 రోజుల చర్చల ప్రక్రియలో పాల్గొంటామని ఆయన తెలిపారు. అలాగే శాంతి ఒప్పందంపై శుక్రవారం స్విట్జర్లాండ్‌లో అధికారిక సంతకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

### శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం మద్దతు

ఈ పరిణామాలపై స్పందించిన భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్, అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని భారత్ స్వాగతిస్తోందన్నారు. "ఈ ఒప్పందంతో హర్మూజ్ జలసంధిలో నౌకాయానం నిరాటంకంగా కొనసాగుతుందని ఆశిస్తున్నాం. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం చేపట్టే ప్రతి చర్యకు భారత్ మద్దతుగా ఉంటుంది. ఈ పరిణామాలను స్ఫూర్తిగా తీసుకుని రష్యా-ఉక్రెయిన్ కూడా శాంతి ప్రయత్నాల దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు.

### హర్మూజ్‌లో నౌకాయాన స్వేచ్ఛ

అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని ప్రపంచ నాయకులు సైతం స్వాగతించారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా ఈ పరిణామాన్ని సానుకూలంగా అభివర్ణించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇది అత్యంత అవసరమని పేర్కొంటూ, హర్మూజ్ జలసంధి గుండా నౌకాయాన స్వేచ్ఛను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు.

### అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం

అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం పశ్చిమాసియాలో స్థిరత్వాన్ని పునరుద్ధరించడమే కాకుండా, ప్రపంచ ఇంధన మార్కెట్లపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకు, ఆర్థిక వృద్ధికి ఊతమివ్వడానికి, అలాగే ఇరాన్ అణు కార్యక్రమంపై కొనసాగుతున్న ఆందోళనలకు దౌత్యపరమైన పరిష్కారం దిశగా కీలక అడుగుగా నిలుస్తుందని అంతర్జాతీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### వాషింగ్టన్-టెహ్రాన్ ఒప్పందంలో జాప్యం!

కాగా ఈ ఒప్పందం నేపథ్యంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దెబ్బతీయడానికి ప్రయత్నించారని ట్రంప్ ఆరోపించారు. లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి కారణంగానే వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య ఒప్పందం కుదరడంలో జాప్యం జరిగిందని విమర్శించారు. 'ది న్యూయార్క్ టైమ్స్' ప్రతినిధులతో ఫోన్ సంభాషణ సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# కేవలం వ్యవస్థ వైఫల్యం కాదు

పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దు కేవలం ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యం మాత్రమే కాదని, కోట్ల మంది భారత యువతీయువకుల కలలపై జరిగిన దాడి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజస్థాన్?లోని కోటాలో త్వరలో జరగనున్న విద్యార్థి సదస్సుకు ముందు ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఎక్స్ వేదికగా హిందీలో ఓ పోస్టు పెట్టిన రాహుల్ గాంధీ, విద్యార్థులకు వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదని, దానికి బదులుగా కలలు కన్నందుకు శిక్ష అనుభవిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. "దేశంలోని ప్రతి యువకుడికి నేను ఒక విషయం చెప్పాలని అనుకుంటున్నాను. ఈ రోజు ఈ దేశంలో మీరు పొందుతున్నది కష్టానికి తగిన ప్రతిఫలం కాదు. కలలు కనే ధైర్యం చేసినందుకు మీకు శిక్ష లభిస్తోంది. ప్రతి పేపర్ లీక్?, ప్రతి రద్దు అయిన పరీక్ష, ప్రతి నిలిచిపోయిన రిక్రూట్?మెంట్?- ఇవి కేవలం వ్యవస్థ వైఫల్యాలు మాత్రమే కాదు, కోట్లాది మంది విద్యార్థులపై జరిగిన దాడి. మీరు అలసిపోయారని నాకు తెలుసు. మీరు కోపంతో రగిలిపోతున్నారని కూడా తెలుసు. కానీ ఒక్కటి గుర్తుంచుకోండి. ప్రభుత్వం సమస్యలు వినడానికి నిరాకరించినప్పుడు, మీరు మీ స్వరాన్ని మరింత గట్టిగా వినిపించాలి. అందుకే నేను పిలుపునిస్తున్నాను. జూన్? 17న కోటాలో విద్యార్థుల గళం వినిపిద్దాం. మనమందరం కలిసి సింహగర్జన చేద్దాం. దాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయలేరు. ఇది కోటా నుంచి ప్రారంభమై, దేశంలోని ప్రతి మూలకు చేరుకుంటుంది." యువత భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటం! ఇది యువత భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటమని, తాను ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. మరోవైపు పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఇందుకోసం మొదటి దశలో రాహుల్ గాంధీ విద్యార్థి సదస్సులు ప్రారంభిస్తారని ప్రకటించింది. ఇందులో భాగంగానే మొదటి సదస్సు జూన్? 17న కోటాలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది.



రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు అందరినీ ఏకం చేయడం, బాధితులైన యువత తమ అనుభవాలను పంచుకోవడం కోసం ఒక వేదికను కల్పించడమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. వరుస పరీక్షల వైఫల్యాలు, పేపర్ లీక్ స్కామ్?ల విషయంలో ప్రభుత్వాన్ని జవాబుదారుగా మార్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది.

### రాహుల్ షెడ్యూల్ ఇదే!

రాహుల్ గాంధీ వరుసగా పెద్ద ఎత్తున విద్యార్థి సదస్సులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. జూన్ 17న కోటా, జులై 10న అలహాబాద్?, జులై 11న పట్నా, జులై 14న దిల్లీలో ఈ సదస్సులు జరగనున్నాయి. విద్యార్థులు, ఉద్యోగార్థులు, యువజన సంఘాలు, విద్యావేత్తలు, ఈ పరీక్షల కుంభకోణాల వల్ల నేరుగా నష్టపోయిన వారందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే దీని లక్ష్యం. పేపర్ లీకేజీలు, పెరుగుతున్న పరీక్షల ఖర్చులు, పారదర్శకంగా ఉద్యోగాల నియామకాలు, సరైన విద్యావ్యవస్థను అందించడంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపి, కోట్లాది మంది భారత యువత భవిష్యత్తు ఎలా ప్రమాదంలో పడుతుందో అందరికీ తెలియజెప్పడమే లక్ష్యంగా కాంగ్రెస్ ఈ ఉద్యమాన్ని చేపట్టింది. ఈ దేశవ్యాప్త ప్రచారం కోసం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్?ఎస్?యూఐ), యూత్ కాంగ్రెస్?, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు (పీసీసీ), జిల్లా కాంగ్రెస్ కమిటీలు, దేశవ్యాప్తంగా ఉన్న స్థానిక విభాగాల ద్వారా విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే విషయాన్ని పునరుద్ఘాటించింది.

### నీట్ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్న ఎన్?టీఏ

మరోవైపు నీట్ అభ్యర్థులకు ఎన్?టీఏ చుక్కలు చూపిస్తోంది. ఈ నెల 21న నీట్? రీ-ఎగ్జామ్? జరుగుతుందని ప్రకటించారు. కానీ నీట్ పోర్టల్ మాత్రం మొరాయిస్తోంది. దీనితో అభ్యర్థులు అడ్మిట్ కార్డులు డౌన్?లోడ్ చేసుకోలేకపోయారు. దీనిలో ఎన్?టీఏ మరో లింక్?ను అందుబాటులోకి తెచ్చింది. అయితే అది కూడా సరిగ్గా పనిచేయలేదు. ఫీజ్ రీఫండ్ ఆప్షన్ మరోసారి తనిఖీ చేయండి అంటూ సందేశం కనిపించింది. కానీ బ్యాంకు వివరాల నమోదుకు వెళ్లే, పాత వివరాలు ఏమీ కనిపించడం లేదు. దీనితో రీఫండ్ అవసరం లేకపోతే ముందుకు వెళ్లాలని వెబ్?సైట్?లో సందేశం కనిపించింది. దీనితో రీఫండ్ ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు ఎన్?టీఏ ఈ ఎత్తుగడ వేసిందని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శలు గుప్పిస్తున్నారు.

### నిందితుడు అరెస్టు

కాగా, నీట్ అభ్యర్థుల పాస్?వర్డులు, పిన్?లను పోర్టల్ నుంచి దొంగిలించి వారి బ్యాంకు ఖాతాల నుంచి రీఫండ్? సొమ్మును కాజేస్తున్న నిందితుడిని అహ్మదాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిని బిహార్?కు చెందిన 19 ఏళ్ల నవీన్? యాదవ్?గా గుర్తించారు. "బ్రూట్?-ఫోర్స్ అటాక్? ద్వారా నిందితుడు ఆయా ఖాతాల పాస్?వర్డులు, ఎన్?క్రిప్షన్ కీలు, పిన్?లు క్రాక్ చేశాడు. ఆ తర్వాత విద్యార్థుల ప్రొఫైల్?తో లింకైన బ్యాంకు ఖాతా వివరాలు తొలగించి, తన ఖాతా వివరాలు అప్?డేట్ చేశాడు. దీని వల్ల ఒక్కొక్క విద్యార్థులకు అందాల్సిన 17 వందల రూపాయలు అతని ఖాతాలో జమ అయ్యాయి. నిందితుడు 350 మందికి పైగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకోగా, అందులో సుమారు 150 ఖాతాలను యాక్సెస్? చేయగలిగాడు" అని పోలీసులు తెలిపారు.

# ఇజ్రాయెల్‌కు మోదీ సర్కార్ బ్లైండ్ సపోర్ట్

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకు ముగింపు పలికే దిశగా అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. అయితే ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించింది. అయితే ఈ పరిణామం భారత్ ఎదుర్కొంటున్న ఆర్థిక, విదేశాంగ సవాళ్లకు పూర్తి పరిష్కారం కాదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్, ప్రస్తుతం మళ్లీ ప్రాంతీయ, ప్రపంచ రాజకీయాల్లో ప్రభావాన్ని పెంచుకుంటోందని, ఇది భారత్‌కు సవాల్‌ను విసురుతోందని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జూన్ 19న జెనీవాలో ఒక ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందన్న సమాచారం సానుకూల పరిణామని జైరాం రమేశ్ అన్నారు. అయితే ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెలువడకపోయినా, ఈ చర్య ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాన్ని అమెరికా, ఇరాన్ మాత్రమే కాకుండా ఇజ్రాయెల్ కూడా గౌరవిస్తే పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తాత్కాలిక ఒప్పందంగా ప్రారంభమైనా, భవిష్యత్తులో శాశ్వత శాంతి, సాధారణ సంబంధాల పునరుద్ధరణకు ఇది మార్గం సుగమం చేయాలని ప్రపంచవ్యాప్తంగా ఆకాంక్షలు ఉన్నాయని పేర్కొన్నారు.



### హర్మూజ్ తెరవడం భారత్‌కు ప్రయోజనం

ప్రపంచ చమురు రవాణాలో కీలక పాత్ర పోషించే హర్మూజ్?ను పూర్తిస్థాయిలో తిరిగి తెరవబడితే భారత్‌కు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇంధన దిగుమతులపై ఆధారపడే భారత ఆర్థిక వ్యవస్థకు ఇది అనుకూల ప్రభావం చూపుతుందని తెలిపింది. అయితే, ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక సమస్యలకు ఈ పరిణామం ఒక్కటే పరిష్కారం కాదని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభానికి ముందే రూపాయి విలువపై ఒత్తిడి పెరిగిందని, డాలర్ల డిమాండ్-సరఫరా మధ్య అంతరం విస్తరించిందని గుర్తుచేశారు.

### ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలు

దేశీయ డిమాండ్ మందగించడం వల్ల ప్రైవేట్ పెట్టుబడులు బలహీనంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. గత దశాబ్ద కాలంగా వాస్తవ వేతనాల్లో పెద్దగా పెరుగుదల లేదని ఆరోపించారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతులను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దీంతో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడకపోవడంతో పరిశ్రమల విస్తరణ కూడా ఆశించిన స్థాయిలో జరగలేదని విమర్శించారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతులను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పన్ను శాఖలు, దర్యాప్తు సంస్థలకు ఉన్న విస్తృత అధికారాలు పెట్టుబడిదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని కూడా ఆయన ఆరోపించారు.

### మోదీ విదేశాంగ విధానంపై విమర్శలు

ఇజ్రాయెల్ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. ఇజ్రాయెల్‌కు మోదీ ప్రభుత్వం "గుడ్డి భక్తి"తో, బేషరతుగా మద్దతు ఇస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. "మోదీ తన వైఖరిని మార్చుకుంటారని ఆశించడం చాలా ఎక్కువ అవుతుంది. కానీ మానవతా దృక్పథం, భారతదేశం గతంలో అనుసరించిన విధానాలు మాత్రమే కాదు, దేశ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కూడా ప్రస్తుతం కనిపిస్తున్నదానికంటే మరింత సమతుల వైఖరి అవసరం" అని వ్యాఖ్యానించారు.

### పాకిస్థాన్ ప్రభావం పెరిగిందన్న కాంగ్రెస్

2008 ముంబయి ఉగ్రదాడుల అనంతరం భారత్ అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌ను ఒంటరిని చేయడంలో విజయం సాధించిందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం పాకిస్థాన్ ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో మళ్లీ ప్రభావాన్ని పెంచుకుంటున్నట్లు కనిపిస్తోందని అన్నారు. చైనాతో పాకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడటం భారత్‌కు కొత్త భౌగోళిక-రాజకీయ సవాళ్లను సృష్టిస్తోందన్నారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత విదేశాంగ విధానం మరింత చురుకుగా, సమతుల్యంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.

## భారత అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రం..



భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (ఆ=ఆూ) మరో కీలక మైలురాయిని అధిగమించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణి (ా=ాూజవీ)ని సోమవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ ఫ్లైట్-టెస్ట్ నిర్వహించారు. ఈ ప్రయోగం నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను పూర్తిగా చేరుకుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా క్షిపణి గమనాన్ని పర్యవేక్షించినట్లు పేర్కొంది. ఈ విజయంతో సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించే భారత సామర్థ్యం మరింత పెరిగినట్లయింది. రక్షణ కార్యదర్శి, డీఆర్‌డీఓ ఛైర్మన్ రాజేష్ కుమార్ సింగ్‌తో పాటు భారత నౌకాదళం, వాయుసేనకు చెందిన ఉన్నతాధికారులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ా=ాూజవీ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ బృందాన్ని, పరిశ్రమ భాగస్వాములను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. డీఆర్‌డీఓ ప్రయోగశాలలు, భారత పరిశ్రమ భాగస్వాములతో కలిసి ఈ క్షిపణిలోని అన్ని ఉపవ్యవస్థలను దేశీయంగానే అభివృద్ధి చేశాయి. బెంగళూరులోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ాణఆజు) నోడల్ లేబొరేటరీగా వ్యవహరించింది. ఈ విజయం 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో కీలక ముందడుగు అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెండు రోజుల క్రితమే డీఆర్‌డీఓ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ (దీవీణ), యాంటీ-షిప్ క్షిపణులను వరుసగా పరీక్షించిన విషయం తెలిసిందే.

## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి

రాజస్థాన్‌లో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి జరిగింది. నీట్‌తో సహా వివిధ జాతీయ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జయపురలో సీజేపీ ఆందోళనలు చేపట్టింది. ఈ ఆందోళనలో పాల్గొన్న అభిజిత్ దీప్కేపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. అతని చెంపపై కొట్టారు. అభిజీత్‌ను కొట్టిన వ్యక్తులపై సీజేపీ కార్యకర్తలు మూకుమ్మడి దాడి చేశారు. "సీజేపీ నిరసన ప్రదర్శన సమయంలో కొందరు వ్యక్తులు అభిజీత్? దీప్కేపై దాడి చేసి, చెంపదెబ్బలు కొట్టారు. దీప్కే మద్దతుదారులు ఆయనను తమ భుజాలపై మోసుకెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. దాడి చేసిన వారిలో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నాం. తదుపరి విచారణ కొనసాగుతోంది" అని పోలీసులు తెలిపారు. ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న వివరాల ప్రకారం, దీప్కే నిరనస జరుగుతున్న స్థలానికి చేరుకోగానే, మద్దతుదారులు ఆయనను తమ భుజాలపైకి ఎత్తుకున్నారు. అదే సమయంలో గుంపులో ఉన్న కొందరు యువకులు ఒక్కసారిగా ఆయనపైకి దూసుకొచ్చి చెంపదెబ్బలు కొట్టారు. దీనితో దీప్కే మద్దతుదారులు సదరు నిందితులను పట్టుకొని, వారిపై ఎదురుదాడి చేశారు. దీనితో పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత నిరసనకారులు అవినీతికి, పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ఈ సమస్యలపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

### ఇది పిరికితనానికి నిదర్శనం

ఈ ఘటనపై స్పందించిన అభిజీత్ దీప్కే, భౌతిక దాడులు పిరికితనానికి నిదర్శమని చెప్పారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై శాంతియుత మార్గంలో తమ గళాన్ని వినిపిస్తూనే ఉంటామని ఎక్స్ వేదికగా తెలిపారు. "భౌతిక దాడులు భయం, పిరికితనానికి సంకేతం. మేము శాంతియుతంగా మా గళాన్ని వినిపిస్తూనే ఉంటాం. నేను గాంధీ, అంబేద్కర్ అనుచరుడిని. శాంతి, ప్రేమతో ఈ పోరాటాన్ని కొనసాగిస్తాను. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. "

### బొద్దింక వేషంలో ధర్నా

మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో దీపక్ శర్మ అనే సామాజిక కార్యకర్త వినూత్నంగా ధర్నా చేశాడు. గంగా, యమున నదుల్లోకి మురికి నీటికి వదలడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రయాగ్‌రాజ్ మున్సిపల్ ఆఫీస్ ముందు, బొద్దింక డ్రస్ వేసుకొని నిరసన తెలిపాడు. "ఈ రెండు పవిత్ర నదుల్లోకి మురికి నీరు, విషపూరిత రసాయనాలు కలుస్తున్నాయి. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకే నేను బొద్దింక వేషం వేసుకొని నిరసన తెలిపాను. బృందావన్ నుంచి ప్రయాగ్‌రాజ్ సంగమం వరకు ఉన్న నదుల్లో మురికి నీరు కలవకుండా ఆపడంలో యూపీ జల్ నిగమ్, కాలుష్య నియంత్రణ బోర్డు, ప్రభుత్వ కార్యాలయాలు పూర్తిగా విఫలమయ్యాయి" అని దీపక్ శర్మ చెప్పారు. మథుర-బృందావన్ మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన ఓ లెటర్‌ను చూపిస్తూ, "మురుగు కాలువల నీటిని మళ్లించడం, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్వహణ బాధ్యత అంతా యూపీ జల్ నిగమ్‌దేనని సదరు సంస్థ ఒప్పుకుంది. అయినప్పటికీ సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు పట్టించుకోకుండా, చాలా కాలువల మురికినీటిని నేరుగా యమునా నదిలోకి వదిలేస్తున్నారు. ఈ జల కాలుష్యం వల్ల త్రివేణి సంగమ ప్రాంతంలో పాడైపోతోంది. నీటిలోని చేపలు, ఇతర జీవాలు చనిపోతున్నాయి" అని దీపక్ శర్మ ఆవేదన వ్యక్తం చేశాడు. నదుల్లో మురికి నీరు కలవకుండా 100 శాతం అడ్డుకోవాలని, తప్పు చేసిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు 15 రోజుల్లోగా ఈ పని చేయాలని ఆయన కోరారు. ఈ లోగా సమస్యను పరిష్కరించకపోతే, తాను హైకోర్టుకు వెళ్తానని, ఈ ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్తానని హెచ్చరించారు.

## తుదిదశలో అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది దశలో ఉందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌లను) కచ్చితంగా పాటిస్తూ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) త్వరలోనే తన తుది నివేదికను సమర్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఏఏఐబీ తుది నివేదిక కోసం తామంతా ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. "ఎయిర్ ఇండియా ాూ×-171 విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది నివేదిక కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం. ఏఏఐబీ ఈ దర్యాప్తు ప్రక్రియను అనవసరంగా వేగవంతం చేయాలని అనుకోవడం లేదు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌ను) చాలా కచ్చితంగా పాటించాలనుకుంటోంది. ఇది అంతర్జాతీయ దర్యాప్తు విధానంలోని ఏ దశనూ విస్మరించట్లేదు. ఏఏఐబీ విమాన ప్రమాదం దర్యాప్తుపై చాలా క్షుణ్ణంగా దృష్టి సారిస్తోంది. అందుకే కాస్త సమయం తీసుకుంటోంది. అయితే ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనకు సంబంధించిన దర్యాప్తు చివరి దశలో ఉండడంతో ఇటీవలే ఏఏఐబీ ఒక ప్రకటన విడుదల చేసింది. దర్యాప్తును పూర్తి చేసి, త్వరలోనే మాకు తుది నివేదికను ఏఏఐబీ సమర్పించవచ్చు."

### విమాన దుర్ఘటనలో 260 మంది మృతి

కాగా, గతేడాది జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా ాూ×-171 విమానం ప్రమాదానికి గురైంది. ఓ హాస్టల్ భవనంపై కుప్పకూలింది. ఈ ఘటనలో 229 మంది విమాన ప్రయాణికులు, 12 మంది సిబ్బంది, 19 మంది విద్యార్థులు సహా మొత్తం 260 మంది మరణించారు. ఈ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ అనే వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్ పరిహారం ఇచ్చింది.

# కిషన్‌రెడ్డి వల్లే మెట్రోకు ఇబ్బందులు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో నిర్మాణానికి కిలోమీటర్‌కు రూ.350 కోట్లు ఖర్చు అవుతుందని, ఎల్‌అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు భాగస్వాములుగా ఉన్నారని, తక్కువ వడ్డీకి రుణాలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్‌కు రూ.లక్షా 52 వేల కోట్లు అప్పుగా ఇచ్చారని, గతంలో కేసీఆర్‌కు ఆర్‌ఈసీ రూ.1.61 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిందని, ఎలాంటి గ్యారెంటీ లేకుండా రూ.3.15 లక్షల కోట్లు అప్పుగా ఇచ్చారని తెలిపారు. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి 4 శాతం వడ్డీకి రూ.13,600 కోట్ల రుణం ఇప్పించామని సీఎం తెలిపారు. బ్యాంకుల అప్పులకు రేవంత్ రెడ్డికి తేలికగా పనిచేస్తే తెలంగాణలో బీజేపీకి ఇబ్బందులు వస్తాయని కిషన్‌రెడ్డియయ ఖట్టర్, అశ్వినీకి చెప్పారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఖట్టర్, అశ్వినీకి చెప్పాకే సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.

కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు : గతంలో కిషన్‌రెడ్డిని కేసీఆర్ ఏమని తిట్టారో ప్రజలందరికీ తెలుసునని సీఎం తెలిపారు. ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి రుణ నిధులు ఇంకా ఎందుకు మంజూరు కాలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హామీ ఇచ్చినా కూడా లోన్ డబ్బు ట్రాన్స్‌ఫర్ కాలేదని, ఐఆర్‌ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్‌లో ఉన్నది కిషన్‌రెడ్డికి బాధ్యత లేదా? అని నిలదీశారు. కిషన్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్ కలిసి మెట్రో ఫేజ్-2ను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారని విమర్శించారు.

**కిషన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేద్దామా?**

మెట్రో బదిలీని చాలా కష్టపడి ఒక కొలిక్కి తీసుకువచ్చామన్న రేవంత్ రెడ్డి.. ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా వాడుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. మరి మెట్రో విస్తరణకు మాత్రం కేంద్రం ఎందుకు సహకరించట్లేదని నిలదీశారు. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు కేంద్రం వద్దే ఆగి ఉందని విమర్శించారు. ఇటీవల అన్ని రాష్ట్రాలకు అనుమతి ఇచ్చి హైదరాబాద్‌కు ఆపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోకు అనుమతి ఇచ్చి హైదరాబాద్‌ను ఆపారని తెలిపారు. తెలంగాణపై కేంద్రం తీవ్రమైన వివక్ష కొనసాగిస్తోందని మండిపడ్డారు. మెట్రో అనుమతుల కోసం కిషన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేద్దామా? అని అడిగారు. కిషన్‌రెడ్డి వెనుక ఎవరున్నారో తాను నేరుగా చెప్పట్లేదని అన్నారు. కిషన్‌రెడ్డి కేబినెట్ మంత్రి కాబట్టి ఆయనకే ఎక్కువ బాధ్యత ఉందని హితువు పలికారు.

**రాజీనామా చేస్తే మేము కూడా చేస్తాం**

బీజేపీ ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ప్రధాని మోదీ రాజీనామా చేస్తారా? సీఎం నిలదీశారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని, ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ అన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్ ప్రకటించారని, ఇంకా సాకారం కాలేదని తెలిపారు. అన్నింటికి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే తాము కూడా చేస్తామని ప్రకటించారు.

"ఫేస్?-1 మెట్రోను మేము కొనుగోలు చేసుకుంటున్నాం. మా డబ్బులే కట్టుకుంటున్నాం. మా గ్యారంటీనే ఇచ్చాం. మా కర్మ బాగలేక ఇండియన్? రైల్వే ఫైనాన్స్? కార్పోరేషన్? కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ దగ్గర అప్పుకు మొత్తం ఒప్పందాలు, సంతాకాలు చేసుకున్నాం. నిధుల విడుదలకు ఈరోజు చివరి రోజు. మరి ఈరోజు విడుదల చేస్తావా? చెయ్యవా? కిషన్?రెడ్డి. 5 గంటల వరకు బ్యాంక్? ఉంటుంది. ఇది మొదటిది. రెండవది ఫేస్?-2 కి 122 కిలోమీటర్లకు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం తీసుకుంటదా? తీసుకోదా? ఒకవేళ తీసుకోకపోతే మాకు ఎల్?ఓసీ ఇవ్వండి. హెచ్?ఎమ్?ఆర్?ఎల్? నుంచి మేమే సేమ్? అదే ఐఆర్?ఎఫ్? నుంచి సేమ్? లోన్? తెచ్చుకుని సేమ్? మెట్రో విస్తరించుకుని ప్రజలకు మెట్రోను అంకితం చేస్తాం. ఇంతకుమించి నాకు నీకు గట్టు పంచాయితీ ఏ పంచాయితీ లేదు. మీ పట్ల నాకు గౌరవం ఉంది" రేవంత్ రెడ్డి, సీఎం

# భాగ్యనగరంలో సిగ్నేచర్ టవర్లు

# రాయదుర్గం, కోకాపేటలో బిల్డర్ల ప్లానింగ్

ఇటీవల వచ్చిన ఒక సినిమాలో హీరో అమెరికా వెళతాడు. విమానాశ్రయంలో దిగి క్యాబ్‌లో సిటీలో ప్రయాణిస్తూ అక్కడి ఆకాశహర్మ్యాలను చూస్తాడు. ఇది అచ్చం మన గచ్చిబౌలిలా ఉంది అంటాడు. హైదరాబాద్ నగరంలోని ఆకాశహర్మ్యాల నిర్మాణాలు సిటీ స్కైలైన్ రూపురేఖల్ని పూర్తిగా మార్చేశాయని చెప్పడానికి ఈ సినిమా డైలాగ్ సరిపోతుంది.

పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లోకి ఒకసారి వెళితే విదేశాల్లో ఉన్నామా అనే ఫీలింగ్ వస్తుంది. ఇక్కడ దర్శనమిస్తున్న అద్దాల మేడలు కొత్త లోకంలో ఉన్నామా అనే అనుభూతినిస్తాయి. దేశ ప్రజలనే కాకుండా ఈ ప్రాంతం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. ముంబయి తర్వాత అత్యధిక భవనాలు ఈ ప్రాంతంలోనే ఉన్నాయి.

**డబ్బాల మాదిరి భవనాలు**

భాగ్యనగరంలో ఇప్పటి వరకు నిర్మించిన వాణిజ్య, నివాస భవనాలన్నీ సుమారుగా ఒకే రీతిలో ఉన్నాయి. ఆర్కిటెక్చర్ విషయంలో పెద్దగా ఎలాంటి మార్పులూ కనిపించడం లేదు. భవన నిర్మాణాలన్నీ డబ్బా మాదిరి ఉన్నాయని విమర్శించే వారూ ఉన్నారు. నివాస భవన నిర్మాణాల్లో వాస్తురీత్యా ప్రయోగాలకు పెద్దగా అవకాశం లేదని బిల్డర్లు ఇంతకాలం చెబుతూనే ఉన్నారు. కొందరు డెవలపర్లు వైవిధ్యం కోసం ఆకాశహర్మ్యాల చివరి అంతస్తుల్లో అన్ని టవర్లను కలిపి వాకింగ్? ట్రాక్‌ల వంటివి నిర్మించారు. అత్యంత ఎత్తులోని టవర్లను కలపడం ఇంజినీరింగ్ పరంగా సవాలుగా మారుతోంది. అయినా వారు ప్రయత్నిస్తున్నారు. కానీ భవనం ఆర్కిటెక్చర్ పరంగా ఐకానిక్‌గా ఉన్న భవనాలు నగరంలో పెద్దగా కన్పించవు.

నాలుగు వందల సంవత్సరాల క్రితం నాటి చారిత్రక కట్టడం చార్మినార్, 90వ దశకం చివరలో నిర్మించిన హైటెక్‌సిటీలోని సైబర్ టవర్స్ గురించే ఇప్పటికీ మాట్లాడుకుంటాం. కొండాపూర్‌లో ఒక ఐటీ పార్క్ కొంత భిన్నంగా ఉంటుంది తప్ప ఆర్కిటెక్చర్ పరంగా ఆ స్థాయిలో ఇంకో భవనం కన్పించడం లేదు.

**ల్యాండ్‌మార్క్‌గా నిలిచిపోయే టవర్లు**

గృహ నిర్మాణాల అంశంలో పరిమితులు ఉన్నాయి. దీంతో వాణిజ్య భవనాల్లో ల్యాండ్‌మార్క్‌గా నిలిచిపోయే టవర్లు నిర్మించడానికి బిల్డర్లు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీనికోసం వ్యూహాత్మకంగా ఎంతో ప్రాముఖ్యత కల్గిన రాయదుర్గం, కోకాపేట వంటి ప్రాంతాలను ఎంపిక చేసుకొంటున్నారు.



హైదరాబాద్‌లో కమర్షియల్ రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ ఉండటంతో ప్రీమియం గ్రేడ్-ఏ ఆఫీస్ స్పేస్ కోసం ప్రభుత్వం ఇటీవల వేలం నిర్వహించింది. దీనిలో కొందరు బిల్డర్లు రికార్డు స్థాయి ధరల్లో భూములు కొనుగోలు చేశారు. ఎకరానికి గరిష్ఠంగా రూ.237 కోట్ల వరకు వెచ్చించి భూములను సొంతం చేసుకున్నారు. ఇక్కడ కట్టే భవనాలపై నగరవాసులే కాకుండా తోటి బిల్డర్లు సైతం ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. ఎలాంటి నిర్మాణాలు ఇక్కడ రానున్నాయోనని ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ భూములను వేలంలో సొంత చేసుకున్న బిల్డర్లు సైతం సిగ్నేచర్ టవర్ల నిర్మాణం కోసం అంతర్జాతీయ స్థాయి ఆర్కిటెక్ట్‌లను సంప్రదిస్తున్నారు.

"రాయదుర్గంలో మేం వేలంలో కొనుగోలు చేసిన 5.09 ఎకరాల భూమిలో విలక్షణమైన, భారీ లగ్జరీ టవర్ అభివృద్ధి చేయనున్నాం. యూ ఆకారంలో ఒక సిగ్నేచర్ టవర్ నిర్మిస్తాం. 145 మీటర్ల ఎత్తుతో 30 అంతస్తులతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపొందిస్తాం"

అన్నీ ఒకేచోట ఉండేలా వాణిజ్య భవనాల నిర్మాణం : గతంలో కార్యాలయాలు అనేకం ఐటీ స్పేస్ ప్రాంతానికే పరిమితం అయ్యేవి. ఇప్పుడు వీటితోపాటు రిటైల్, ఆతిథ్య విభాగాలు ఒకేచోట ఉండేలా వాణిజ్య భవనాల నిర్మించేలా బహుళజాతి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ ఇందుకు ఉదాహరణ. ఐటీ పార్కుకు దగ్గరలోనే పెద్ద సంఖ్యలో రెస్టారెంట్లు, ఫుడ్‌కోర్టులు, వినోద కేంద్రాలు ఉన్నాయి. పని రోజుల్లోనే కాకుండా సెలవు రోజుల్లోనూ ఇక్కడ సందడి వాతావరణం కనిపిస్తుంది. నగరంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో కార్యాలయాల పైఅంతస్తుల్లో హోటల్స్ వంటివి ఉన్నాయి. కొత్తగా వచ్చే వాణిజ్య భవనాలను ఈ విధంగా సమ్మిళితంగా నిర్మిస్తున్నారు. ఫలితంగా సంస్థాగత మదుపర్లు, జీసీసీలు, హాస్పిటాలిటీ ఆపరేటర్ల నుంచి ఆదరణ లభిస్తుందని డెవలపర్లు భావిస్తున్నారు.

# బంజారాహిల్స్ టూ పీవీఎక్స్ ప్రెస్ హైవే

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా కీలక కారిడార్లను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ సరికొత్త మౌలిక వసతుల ప్రాజెక్టును తలపెట్టింది. ప్రధాన నగరం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణం సాఫీగా సాగేలా సరికొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1లోని జీవీకే వన్ మాల్ వద్ద ప్రారంభమై.. మాసబ్‌ట్యాంక్ మీదుగా ప్రస్తుతం ఉన్న పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేకు అనుసంధానం చేసేలా సుమారు 4 కిలోమీటర్ల పొడవైన పైవంతెనను నిర్మించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి హెచ్‌ఎండీఏ ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే పనులను ప్రారంభించింది. రానున్న రెండేళ్ల కాలంలోనే ఈ కారిడార్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం నగరం నుంచి ఎయిర్‌పోర్టుకు వేగంగా చేరుకోవడానికి పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులో ఉన్నప్పటికీ ప్రధాన నగరం నుంచి ఆ ఎక్స్‌ప్రెస్‌వేను చేరుకోవడమే ప్రయాణికులకు పెద్ద నరకంగా మారింది. ముఖ్యంగా రద్దీ వేళల్లో బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1, జీవీకే మాల్, తాజ్‌కృష్ణ, కేర్ ఆసుపత్రి, మాసబ్‌ట్యాంకు జంక్షన్లను దాటడానికి వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. కొన్నిసార్లు ఈ కొద్దిపాటి దూరం దాటడానికే గంటల కొద్దీ సమయం పడుతుండటంతో విమాన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ఈ నేపథ్యంలో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బంజారాహిల్స్, మాసబ్‌ట్యాంక్ వైపు ఇరువైపులా ట్రాఫిక్ సమస్యకు పెద్ద ఊరట లభించనుంది. బేగంపేట, సోమాజిగూడ నుంచి వచ్చే వాహనదారులు పంజాగుట్ట ఫ్లైఓవర్ ద్వారా నేరుగా ఈ కొత్త జీవీకే ఫ్లైఓవర్ ఎక్కి ఎక్కడా ఆగాల్సిన అవసరం లేకుండా ఆరాంఘర్ జంక్షన్‌కు, అక్కడి నుంచి నేరుగా ఎయిర్‌పోర్టుకు చేరుకోవచ్చు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం వ్యూహాత్మక ర్యాంపులను డిజైన్ చేస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12 ప్రాంతంలో ఒక డౌన్ ర్యాంపును నిర్మించనున్నారు. ఇది ఎయిర్‌పోర్టు వైపు నుంచి వచ్చే వాహనాలు రోడ్డు నంబరు 10, 12 వైపు వెళ్లేందుకు ఉపయోగపడుతుంది. అలాగే ఖైరతాబాద్, సోమాజిగూడ నుంచి చింతల్‌బస్తీ మీదుగా రోడ్డునంబర్ 12 వైపు వెళ్లే వాహనాల కోసం చింతల్‌బస్తీ జంక్షన్ వద్ద ప్రధాన ఫ్లైఓవర్ కింద నుంచి మరో చిన్న పైవంతెన నిర్మించాలని అధికారులు యోచిస్తున్నారు. ఇక లక్డీకపూల్, మాసబ్‌ట్యాంక్ జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలు కొత్తగా నిర్మించే ఫ్లైఓవర్ పైకి సాఫీగా వెళ్లేందుకు వీలుగా ఎన్‌ఎండీసీ భవనం ముందు ఒక అప్ ర్యాంపును ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక త్వరలోనే సిద్ధం కానుందని హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ రవీందర్ తెలిపారు. డీపీఆర్ రూపకల్పన పూర్తయిన తర్వాత ప్రాజెక్టుకు అయ్యే మొత్తం వ్యయం, భూసేకరణ అవసరాలు, ఇతర సాంకేతిక అంశాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలను శాశ్వతంగా దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పైవంతెన నిర్మాణానికి కృతనిశ్చయంతో ఉందని, నిధుల కొరత లేకుండా వేగంగా పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులతో పాటు పశ్చిమ హైదరాబాద్ ప్రజలకు సైతం ఎంతో వెసులుబాటు లభిస్తుంది.

## అమరవీరులను గుర్తించేందుకు 12 సంవత్సరాలు సరిపోలేదా?

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించిన సమావేశంలో పవన్ మాట్లాడారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించేందుకు బయల్దేరితే రాష్ట్ర ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఇండియా గేట్‌కు వెళ్లి సైనికులకు వందనం చేయాలంటే కశ్మీర్, పంజాబ్‌లో పుట్టాలా? అని ప్రశ్నించారు. తనకు స్ఫూర్తినిచ్చిన నేల తెలంగాణ అని స్పష్టం చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 1200 మంది అమరులయ్యారని గుర్తు చేశారు. ఒక నేల కోసం ఇంతలా ఆత్మబలిదానాలు చేసుకుంటారా? అనిపించిందని, అందుకే వారంటే తనకు గౌరవమని తెలిపారు. యువతను బలిచేసి నేతలు గద్దెనెక్కారని అన్నారు. అమరవీరులను గుర్తించేందుకు 12 సంవత్సరాల సరిపోలేదా? ప్రశ్నించారు. ఏ ఆశయాల కోసం తెలంగాణ వచ్చిందో దాని కోసం జనసేన తన వంతు కృషి చేస్తుందని మనస్ఫూర్తిగా మాటిస్తున్నానని హామీ ఇచ్చారు. పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని నేతలు, కార్యకర్తలు నిలబడాలని కోరారు. జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం' పేరిట ఢిల్లీలో జనసేన పార్టీ సమావేశం నిర్వహిస్తోంది. ఈ సమావేశంలో జనసేనాని పవన్ కల్యాణ్ జాతీయ సమైక్యతపై పార్టీ నేతలు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జాతీయ సమగ్రత, దేశభక్తి జనసేనకు కీలకాంశాలు పవన్ స్పష్టం చేశారు. జనసేన ద్వారా దేశ సమగ్రతా స్ఫూర్తిని తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**ఢిల్లీకి రాగానే వెనక్కి తగ్గుతారు**

ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదాన్ని చాటాలంటే ఢిల్లీనే సరైన ప్రాంతమని వివరించారు. కేంద్రం మెడలు వంచుతామంటూ మాట్లాడే నేతలు, వాస్తవానికి అలాంటి నేతలు ఢిల్లీకి రాగానే వెనక్కి తగ్గుతారని, ఢిల్లీకి వచ్చాక మెత్తబడిపోతారని పవన్ వ్యాఖ్యానించారు. అది దేశ రాజధాని విశిష్టత అన్న ఆయన దేశ సమగ్రతను దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు ఎప్పుడూ సిద్ధమవుతుంటాయని కాక్రోచ్ పార్టీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. యువత ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు.

"తెలంగాణ ఏర్పాటుకు ఏనాడూ జనసేన అడ్డు చెప్పలేదు. ఏపీని విభజించిన తీరుపై మాత్రమే ఆవేదన వెలిబుచ్చాం. రాష్ట్రాన్ని విభజించిన నాటి నుంచి ఇవాళ్టికి కాంగ్రెస్ ధోరణి మారలేదు. కాంగ్రెస్ విభజన తీరు అసంతృప్తిని, అశాంతిని సృష్టించింది. ఇవాళ్టికి వారసత్వ సమస్యలు, ఆస్తుల పంపిణీ వంటివి అలానే ఉన్నాయి. తెలంగాణలో జనసేన సభకు అనుమతివ్వకుండా అడ్డుకున్న పరిస్థితి. ఢిల్లీ మెడలు వంచుతాం. తడాఖా చూపిస్తామని చాలామంది పెద్దమాటలు చెబుతారు. వాస్తవానికి అలాంటి నేతలు ఢిల్లీకి రాగానే వెనక్కి తగ్గుతారు. ప్రతి వ్యక్తి కూడా సమాజంలో మార్పు తేవొచ్చు. ఈమధ్య కాక్రోచ్ పార్టీ ఎలా పుట్టుకొచ్చిందో చూస్తున్నాం. కాక్రోచ్ పార్టీని చూస్తే చలిచీమల పద్యం గుర్తుకువచ్చింది. చలిచీమలు కూడా బలమైన పామును చంపేస్తాయి" - పవన్ కల్యాణ్, ఏపీ ఉపముఖ్యమంత్రి

## "నిండుకుంటున్న సింగరేణి బొగ్గు నిల్వలు"

-మొదటిపేజీ తరువాయి

3.64 లక్షల టన్నుల నిల్వలే అందుబాటులో ఉన్నాయి. పెరుగుతున్న డిమాండ్?కు విద్యుదుత్పత్తి జరగాలంటే థర్మల్ కేంద్రాలకు నిరంతరమైన బొగ్గు సరఫరా అత్యంత కీలకమైనది.

**దేశంలోనే ఇంత తక్కువ నిల్వలు**

తెలంగాణలోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 3,200 మెగావాట్ల సామర్థ్యమున్న 4 యూనిట్లలో ఇప్పటికే వాణిజ్య ప్రాతిపాదికన విద్యుదుత్పత్తి ప్రారంభమైంది. కానీ జూన్?లో 21 శాతం ఈ నెలలో మాత్రం కేంద్రంలో 21 శాతమే విద్యుదుత్పత్తి చేసినట్లు సీఈఏ తెలిపింది. యాదాద్రికి రోజుకు 43,700 టన్నుల బొగ్గును చేయాలి. కానీ ఈ నెల 13న మాత్రం 13,500 టన్నులు మాత్రమే వచ్చింది. దేశవ్యాప్తంగా కనీస నిల్వలుగా ఎప్పుడూ 11.32 లక్షల టన్నులు ఉండాలి. కానీ ప్రస్తుత నిల్వలు 18 శాతం మాత్రమే ఉంది. దేశంలోనూ ఎక్కడ ఇంత తక్కువ బొగ్గు నిల్వలు లేవని ఈ నివేదిక చెబుతోంది. యాదాద్రికి అవసరమైన జీ 9 గ్రేడ్ బొగ్గు పంపాలని సింగరేణిని పలుసార్లు అడిగినప్పటికీ సరఫరా చేయడం లేదని జెన్‌కో వర్గాలు తెలిపాయి.

**వెబ్‌సైట్‌లో వివారాలు పెట్టడం ఆపేసిన సింగరేణి**

దేశంలో అన్ని బొగ్గు సంస్థలు నెలవారీ ఉత్పత్తి, సరఫరా, విక్రయం, నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు ఆయా సంస్థల వెబ్‌సైట్‌లో పెట్టడం ఆనవాయితీగా ఉంది. కానీ సింగరేణి సంస్థ మాత్రం ఫిబ్రవరి నుంచి వెబ్‌సైట్‌లో వివరాలు పోస్ట్ చేయడం నిలిపివేసింది. గత ఐదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా సిగరేణి ఉత్పత్తి గతేడాది 58 మిలియన్ టన్నులకు పడిపోయింది. నెలవారీ నివేదికలకు సంబంధించిన ఉత్పత్తి, సరఫరా వివరాలలో నివేదికలో లేని నిల్వలున్నాయనే ఆరోపణతో వెబ్‌సైట్లో పెట్టకూడదని ఉన్నతాధికారి ఆదేశించినట్లు సమాచారం. తెలంగాణ థర్మల్ కేంద్రంలో కనీస నిల్వలు లేవని బొగ్గు సరఫరా పెంచాలని సీఈఏ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంది.

**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు పరిస్థితి**

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు క్రమంగా తగ్గుతున్నాయి. కొత్త మైన్స్ రాకపోవడం, పాత గనుల్లో పురోగతి లేకపోవడంతో సంస్థ అదోముఖంలో వెళుతుంది. సింగరేణి బొగ్గు విక్రయాలకు సంబంధించిన ధరలు అధికంగా ఉన్నాయని 20 పరిశ్రమలు సంస్థ నుంచి కొనుగోళ్లు ఇప్పటికే మానేశాయి.


# నిధుల్లేక నీరసిస్తున్న పాఠశాల పనులు

**నల్గొండ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మన ఊరు - మన బడి' బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాం లో చేసిన పనులకు సంబంధించి రూ. 300 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. ప్రతి నెలా రూ.50 కోట్ల చొప్పున విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్.. గత ఏప్రిల్ నెలలో మాత్రమే రూ.50 కోట్లు చెల్లించింది. విడుదల చేసిన దాంట్లోనూ రూ. 46 కోట్లు ఓ పెద్ద కంపెనీకే ఇచ్చిందని చిన్న కాంట్రాక్టర్లు చెబుతున్నారు. పను లు చేపట్టి మూడేళ్లవుతున్నా బిల్లులు రాకపోవడంతో చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారింది. బీఆర్‌ఎస్ హయాంలో మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 9 వేల ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, నిర్మాణ పనులు చేపట్టింది. దాదాపు వెయ్యి మంది కాం ట్రాక్టర్లు ఈ పనులు చేశారు. డైనింగ్ హాల్, మ రుగుదొడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రికల్ వంటి మైనర్ పనులను చిన్న కాంట్రాక్టర్లు అప్పగించగా, పేయంటింగ్, స్మార్ట్ క్లాస్‌లకు సంబంధించి డిజిటల్ బోర్డులు ఏర్పాటు తదితర పెద్ద పనులను ఓ బడా కంపెనీకి ఇచ్చారు. వెయ్యి మంది కాంట్రాక్టర్లలో రూ.10 లక్షల లోపు పనులు చేసిన వారు 600 మంది వరకు ఉంటారు. ఇందులో రూ.5 లక్షల లోపు పనులు చేసిన వాళ్లకు దాదాపు రూ.141 కోట్లు, రూ.5- 10 లక్షల లోపు రావాల్సిన బిల్లులు రూ.75 కోట్లు, రూ.10-30 లక్షల లోపు రూ.75 కోట్లు, రూ.30 లక్షలకు పైగా రావాల్సిన బిల్లులు రూ. 50 కోట్లకుపైగా ఉంటాయి. మొత్తం కలిపి చిన్న కాంట్రాక్టర్లకు రూ.350 కోట్ల వరకు చెల్లించా ల్సి ఉంది. ఇందులో రూ.50 కోట్లు విడుదల చేయగా ఇంకా రూ.300 కోట్లు చెల్లించాల్సి ఉం ది. బడా కంపెనీలకు రూ.650 కోట్లకు దాదాపు క్లియర్ చేసినట్లుగా ఓ కాంట్రాక్టర్ తెలిపారు. అప్పులు చేసి మరీ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, బిల్లులు రాకపోవడంతో వడ్డీ భారం పెరుగుతుందని చిన్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి రూ.100 కోట్లు చెల్లిస్తే మైనర్ పనులు చేసిన వారి సమస్యలు పరిష్కారమవుతాయని అంటున్నారు. రూ.5 లక్షల లోపు బిల్లులకు కూడా మూడేళ్లుగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పెద్ద కాంట్రాక్టర్లకు దాదాపు 99 శాతం బిల్లులు క్లియర్ చేసిన ప్రభుత్వం.. తమకు రేపుమాపు అంటూ కాలయాపన చేస్తుందని అంటున్నారు. ప్రభుత్వాన్ని బిల్లులు అడిగితే డబ్బుల్లేవు, ఉన్నప్పుడు ఇస్తామని అంటుంది. ఎప్పుడు అడిగినా ఇదే మాట చెబుతుంది. గత ప్రభుత్వంలో కూడా బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఈ ప్రభుత్వంలో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రతి నెలా రూ.50 కోట్ల చొప్పున విడుదల చేస్తానని గత ఏప్రిల్ నెలలో మాత్రమే రూ.50 కోట్లు ఇచ్చింది. ఇందులోనూ 90 శాతం వరకు ఓ బడా కంపెనీకే పోయాయి. ఈనెలలో మరో రూ.50 కోట్లు మంజూరు చేశామంటున్నారు. అవి ఇంకా జమ కాలేదు. అధికారులను అడిగితే నేడోరేపో జమ అవుతాయని అంటున్నారు.

మన తొలివెలుగు

# టార్గెట్ టూ థర్డ్

2024 ఎన్నికల తరువాత మోదీ ప్రభుత్వం ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వచ్చింది. కానీ, గత రెండేళ్లుగా తన బలాన్ని పెంచుకోవడానికి బీజేపీ చాలా చాలా ప్రయత్నాలు చేస్తున్నది. దీర్ఘకాలంగా తమతో ప్రయాణం చేస్తున్న కొన్ని పార్టీలు, పరిస్థితులను బట్టి మారే మరికొన్ని మిత్ర పక్షాలు, రాజకీయ అవసరాలు, అంశాలవారీగా మద్దతిచ్చే పక్షాలకు దగ్గరయ్యేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నది. లోక్‌సభలో ప్రస్తుతం బీజేపీకి 240 సీట్లు ఉన్నాయి.ఎన్డీయే మిత్రపక్షాలను కలిపినా 293 సీట్లతో సాధారణ మెజారిటీ మాత్రమే ఉన్నది. మూడింట రెండొంతుల మెజారిటీ కావాలంటే 362 సీట్లు అవసరం. మూడింట రెండొంతుల మెజారిటీ లేకపోతే ఏమవుతుందో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి అనుభవంలోకి వచ్చింది. దీంతో వివిధ పార్టీలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే 20 మంది టీఎంసీ ఎంపీలు లక్ష్యంగా ఆపరేషన్ లోటస్‌కు తెరదీసినట్టు తెలుస్తున్నది.వీరితో పాటు శిరోమణి అకాలీదళ్ కూడా బీజేపీతో జతకట్టే అవకాశం ఉంది. ఎందుకంటే, త్వరలో జరుగనున్న పంజాబ్ ఎన్నికల్లో అకాలీదళ్‌తో బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే, ఈ రెండు పార్టీల సభ్యులను కలుపుకొని ఎన్డీయే బలం 318కి చేరుతుంది. ఇక తమిళనాడులో డీఎంకేను తోసిరాజని టీవీకేతో కాంగ్రెస్ జతకట్టింది. డీఎంకే గతంలోనూ ఎన్డీయేతో కలిసి పనిచేసింది.ఇటీవల ఇండీ కూటమి సమావేశానికి కూడా డీఎంకే దుమ్మా కొట్టింది. ఈ క్రమంలో డీఎంకేను బీజేపీ సంప్రదించవచ్చు. ఇక వైఎస్సార్సీపీ. టీడీపీతో ఆ పార్టీకి రాజకీయ శత్రుత్వం ఎట్లా ఉన్నప్ప టికీ, మొదటినుంచీ బీజేపీతో సత్సం బంధాలు కొనసాగుతూనే ఉన్నా యి. ఝార్ఖండ్ ముక్తి మోర్చా ఇటీ వలి కాలంలో బీజేపీకి అనుకూ లంగానే మాట్లాడుతున్నది. ఎన్నిక ల్లో ఓటమి తరువాతి పరిణామాల క్రమంలో బీజేడీ నేత నవీన్ పట్నాయక్ మళ్లీ బీజేపీ వైపు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా కీలకమైన బిల్లుల విషయంలో మాత్రం బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ వస్తున్నది. ఇప్పుడు కూడా అదే వైఖరి కొనసాగించవచ్చు.ఇక శరద్ పవార్‌కు బీజేపీతో మంచి సంబంధాలే ఉన్నాయి. ప్రస్తుతానికి ఇండీ కూటమితో కలిసి ఉన్నప్పటికీ, కూతురు సుప్రియ రాజకీయ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. పవార్‌ను బీజేపీ సంప్రదిస్తే, ఆ పార్టీకి ఉన్న 8 మంది బలం ఎన్డీయేకు చేకూరుతుంది. కాకపోతే, టీఎంసీతో పాటు, ఎన్సీపీని విలీనం చేయాలని సోనియాగాంధీ ఇప్పటికే ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ఇందుకు ఆ పార్టీలు ఏ మేరకు అంగీకరిస్తాయనేది చూడాలి. శరద్ పవార్‌తో పాటు డీఎంకేను తనకు అనుకూలంగా మార్చుకోగలిగితే.. బయటి నుంచి కూడా ముఖ్య బిల్లుల విషయంలోనైనా మద్దతు ఇచ్చే పార్టీల బలాన్ని కలుపుకొంటే మోదీ ప్రభుత్వ బలం దాదాపు 355కి చేరుకుంటుంది. మూడింట రెండొంతుల మెజారిటీకి ఇంకా ఏడుగురు తక్కువవుతారు.



ఇక రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజారిటీ అంటే 163. బీజేపీ సొంత బలం 113, మిత్రపక్షాలను కలుపుకొంటే ఈ సంఖ్య 144కి చేరుతుంది. పది మంది టీఎంసీ సభ్యులను కలిపితే 154కి చేరుకుంటుంది. బీజేపీకి మద్దతుగా వైఎస్సార్సీపీ 7, బీజేడీ 5, ముగ్గురు ఇండిపెండెంట్లను కలిపితే 169 అవుతుంది. దీంతో రాజ్యసభలో ఎన్డీయేకు పూర్తి మెజారిటీ వచ్చినట్టే. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.ముఖ్యమైన బిల్లులను పాస్ చేయించు కోవ డానికి ఈ సంఖ్య చాలా కీలకమవు తుంది. ఉమ్మడి పౌరస్మృతి, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు, ఒకే దేశం, ఒకే ఓటు వంటి బిల్లులను ఆమోదించుకోవడానికి బీజేపీకి ఇప్పుడు నంబర్ అవసరమవుతుంది. ము ఖ్యంగా లోక్‌సభలో మెజారిటీ కోసం బీజేపీ పెద్దలు చాలా జాగ్రత్తగా పావులు కదుపు తున్నారు.మరో వైపు ఈసీ కూడా భారత ఎన్నికల సంఘం కేంద్ర పాలకపక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, గత 12 ఏళ్లుగా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి జేబుసంస్థగా మారిందనే ఆరోపణలు, విమర్శలు అనేకం. స్వతం త్ర ప్రతిపత్తి గల ఈ రాజ్యాంగ సంస్థ పక్షపాతంతో అధికారంలో ఉన్న బీజేపీకి వంతపాడుతున్నదని ప్రజాసం ఘాలు, ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అధికార పార్టీకి అనుకూలంగా లక్షల ఓట్లు తొలగించి విపక్షాల ఓటమికి కారణమైందనే ఆరోపణలు ఈ మధ్యకాలంలో మిన్నంటుతున్నాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పక్కనపెట్టి, ఎలక్షన్ల కమిషనర్లను ఎంపిక చేసే కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తిని తప్పించి, కేంద్ర ప్రభుత్వం కొత్త గా తీసుకువచ్చిన చట్టం ఏకపక్షంగా ఉండటంతోనే ఎన్నికల కమిషన్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదనే విమర్శ కూడా ఉంది. ఇటీవల మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీచేసిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది.అయితే, ఈ క్రమంలో ఈసీ వ్యవహరించిన తీరు పై అనుమానాలు రాకమానదు. ఎన్నికలు నిస్సందేహం గా, నిష్పక్షపాతంగా జరగాలి. ఎన్నికల పవిత్రతను కాపాడాల్సిన అంతిమ బాధ్యత ఎన్నికల సంఘంపైనే ఉం టుంది. కానీ, కంచె చేను మేసిందన్నట్లుగా ఎన్నికల సం ఘం నిర్ణయం ఉన్నది. నిజంగానే అభ్యంతరాలు ఉంటే వివరణ కోరాల్సింది. అయితే, ఎన్నికల కమిషన్ అలా చేయలేదు. తెలంగాణలో ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండా, మీనాక్షికి సంబంధం లేని కేసులో వచ్చిన నోటీసులను సాకు చూపి నామినేషన్ తిరస్కరించడం సబబు కాదు. ఈ తతంగం వెనుక బీజేపీ ఉందనే ప్రచారం జరుగుతున్నది.మొన్నటికి మొన్న తమిళనాడులో గవర్నర్ అవలంబించిన తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగించింది. అక్కడ ప్రజలు ఎన్నుకున్న అతిపెద్ద పార్టీని ప్రమాణస్వీకారానికి పిలువకుండా, రెండు రెండు ఆరు అన్నట్లుగా గవర్నర్ వ్యవహారశైలి ఉన్నది. బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరించి తన సీటు గౌరవాన్ని తగ్గించారు. గవర్నర్‌కు సొంతంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చాలా పరిమితమని తెలిసి కూడా కక్రపెత్తనానికి ఒడిగట్టారు. రాజ్యాంగ పరిషత్ చర్చల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గవర్నర్ల పాత్రను చాలా స్పష్టంగా వివరించారు.బ్రిటిష్ పార్లమెంటరీ విధానంలోని ‘ది కింగ్ కెన్ డూ నో రాంగ్’ అనే సూత్రం తెలిసినట్టుగా లేదు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం చూసినా తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్‌కు ముఖ్యమంత్రిగా మొదటి అవకాశం ఇవ్వాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం, అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏ ఒక్క పార్టీకి లేదా కూటమికి స్పష్టమైన మెజారిటీ రానప్పుడు, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అతి పెద్ద పార్టీ నాయకుడిని ఆహ్వానించే విచక్షణాధికారం గవర్నర్‌కు ఉంటుంది.అయితే, ఎమ్మెల్యేల సంతకాలు ముందే కావాలని గవర్నర్ పట్టుబట్టారు. ఇది ముమ్మాటికీ గతంలో

# హ్యాట్రిక్‌పై యోగి గురి



భారత రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్తరప్రదేశ్ లో ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ రికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. గతంలో లాగా కాకుండా, ఈసారి ఎన్నికలకు ముందే యోగి ఆదిత్యనాథ్ తామే సీఎం అభ్యర్థిగా బరిలోకి దిగుతారని పార్టీ జాతీయ నాయకత్వం అధికారికంగా ప్రకటించడం గమనార్హం. గత లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సాధించిన విజయాలకు బ్రేక్ వేయడమే కాకుండా, విపక్షాల ఓటు బ్యాంకును ముక్కలు చేసేందుకు యోగి మార్క్ పొలిటికల్ స్కెచ్ సిద్ధమైంది.అఖిలేష్ యాదవ్ విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చిన ఖఅం పిచ్డే, దళిత్, అల్పసంఖ్యాక్ – వెనుకబడిన, దళిత, మైనారిటీల కూటమి ఫార్ములాను దెబ్బతీయడమే యోగి ప్రధాన ఎజెండా. దీనికోసం ఇటీవల యూపీ క్యాబినెట్‌ను విస్తరిస్తూ ఆరుగురు కొత్త మంత్రులతో యోగి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ విస్తరణ వెనుక పక్కా సోషల్ ఇంజనీరింగ్ దాగి ఉంది. సమాజ్ వాదీ పార్టీ బలంగా నమ్ముకునే యాదవేతర ఓబీసీ , దళిత సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో పెద్దపీట వేయడం ద్వారా అఖిలేష్ యాదవ్ ఓటు బ్యాంకు పునాదులను కదిలించేలా యోగి వ్యూహాత్మక అడుగులు వేశారు. ఎస్పీ సాంప్రదాయ ఓటు బ్యాంకు అయిన యాదవేతర వెనుకబడిన కులాలను తమ వైపు తిప్పుకోవడం ద్వారా అఖిలేష్ ఖఅం ముసుగును తొలగించాలని యోగి ప్లాన్ చేస్తున్నారు. సమాజ్ వాదీ పార్టీలో యాదవుల ఆధిపత్యంపై అసంతృప్తిగా ఉన్న ఇతర ఓబీసీ ఉప–కులాలను మౌర్య, కుర్మీ, నిషాద్, రాజ్‌భర్ వంటి వర్గాలను బీజేపీ తన వైపు తిప్పుకుంటోంది. ఇందుకోసం చిన్న చిన్న ప్రాంతీయ పార్టీలతో పొత్తులను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఆయా సామాజిక వర్గాల చివరి లబ్ధిదారుడికి చేరేలా యోగి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కుల సమీకరణాలతో పాటు రాష్ట్రాన్ని కుదిపేసే క్రైమ్, గ్యాంగ్‌స్టర్ సంస్కృతిని ఉక్కుపాదంతో అణచివేయడం ద్వారా శాంతిభద్రతల అంశాన్ని మరోసారి తన ప్రధాన ఆయుధంగా మలుచుకుంటున్నారు. ఇక రాజకీయంగా విపక్షాలను డిఫెన్స్‌లో పడేసేందుకు యోగి ఆదిత్యనాథ్ మరోసారి తన పాత వైభవమైన ‘హార్డ్ హిందుత్వ’ అస్త్రాన్ని ప్రయోగించారు. ఇటీవల కుషీనగర్, గొండాలలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన నేరుగా సమాజ్ వాదీ పార్టీని రామ విరోధులు గా అభివర్ణించారు. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు దశాబ్దాల పాటు అయోధ్య రామమందిర నిర్మాణాన్ని అడ్డుకున్నాయని, 500 ఏళ్ల హిందువుల నిరీక్షణకు డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే ముగింపు పలికిందని గుర్తు చేశారు. అఖిలేష్ యాదవ్ ఇటీవల అవలంబిస్తున్న సాఫ్ట్ హిందుత్వ పాలిటిక్స్‌ను యోగి తీవ్రంగా ఎండగడుతున్నారు. అభివృద్ధి జాతీయ భద్రత అనే అంశాలను కూడా యోగి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఒకప్పుడు అల్లర్లకు, మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు బ్రహ్మోస్ మిసైల్ తయారీ కేంద్రాలు వస్తున్నాయని, పాకిస్తాన్‌ను సైతం గడగడలాడించే రక్షణ పరిశ్రమలు యూపీ గడ్డపై ఏర్పాటవుతున్నాయని ఆయన చెప్పుకొస్తున్నారు. నవ్య అయోధ్య, కాశీ విశ్వనాథ్ కారిడార్ ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించామని, గతంలో జరిగిన పరీక్షల పేపర్ లీకేజీల నిందితులను జైలుకు పంపామని వివరిస్తున్నారు. అఖిలేష్ యాదవ్ కులాల వారీగా ఓట్లను ఏకం చేసే ప్రయత్నం చేస్తుంటే.. యోగి ఆదిత్యనాథ్ మాత్రం ఆ ఓట్లను చీలుస్తూ హిందూ ఓటు బ్యాంకును ఏకం చేస్తూనే, యాదవేతర వెనుకబడిన వర్గాలను అధికారంలో భాగస్వాములను చేసే ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. గడిచిన రెండు ఎన్నికల కంటే కూడా 2027 లో యూపీ అసెంబ్లీలో భారీ మెజార్టీతో బీజేపీ తిరిగి పీఠాన్ని దక్కించుకుంటుందని యోగి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రూరమైన పొలిటికల్ మైండ్ గేమ్‌లో అఖిలేష్ యాదవ్ యోగి స్పీడ్‌ను ఎంతవరకు తట్టుకుంటారనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

# రెండు రేడియో ప్రసారాల కథ!

20వ శతాబ్దం మొదట్లోనే రేడియో పలికింది. ఎటువంటి తీగలు సాయం లేకుండా, యంత్రం మానవగళాన్ని ఇవ్వటమనేది తొలుత ఎంతో ఆశ్చర్యాన్ని రేకెత్తించింది. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో రేడియో ప్రాధాన్యతను అర్థం చేసుకున్న దేశాలు ముందడుగు వేశాయి. తల్లి, తండ్రి, తోబుట్టువు, పక్క ఇంటి వ్యక్తి, టీచర్, పండితుడు చేసే పనులన్నింటినీ క్రమంగా రేడియో తీర్చటం మొదలైంది; అందుకే రేడియోకు ‘పర్సనల్ కంపానియన్’ అని కితాబిస్తారు.
హైదరాబాద్ సంస్థానాన్ని 1911–1948 మధ్యకాలంలో ఏలిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ సైన్స్, టెక్నాలజీ పట్ల ప్రత్యేక ఆసక్తి, గౌరవం ఉన్న వ్యక్తి. విద్యుత్తు, రైల్వేస్టేషన్, ఎయిర్‌పోర్టు, యూనివర్సిటీ వంటివి ఆయన పాలనలో ఏర్పడి ఎంతో ప్రాధాన్యత పొందాయి. వైర్లెస్ రేడియో ప్రవేశించి, ప్రాచుర్యం పొందుతున్న రోజుల్లోనే నిజాం తన దృష్టిని అటువైపు కూడా సారించి ‘దక్కన్ రేడియో’ ప్రారంభం కావటానికి తోడ్పడ్డారు. అంతకుముందు 1933లో పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న చిన్న ఉద్యోగి మహమ్మద్ అలీ ఉత్సాహంతో ఒక చిన్న రేడియో ట్రాన్స్‌మీటర్ వాడటం మొదలుపెట్టారని, క్రమంగా ఇది ఆదరణ పొందిందని తెలుస్తున్నది. ఈ సమాచారం మీర్ ఉస్మాన్ అలీఖాన్ దాకా వెళ్లటంతో ఆయన ప్రభుత్వం దానిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్తారు.
హైదరాబాద్ నిజామ్ 411 మీటర్లపై నడిచే 4/5 కిలోవాట్ల మీడియం వేవ్ కేంద్రం హైదరాబాద్‌లో, 319 మీటర్లపై నడిచే 250 వాట్ల మీడియం వేవ్ కేంద్రం ఔరంగాబాద్‌లో ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ ప్రాంతంలో కార్యాలయం ఉన్న ఈ హైదరాబాద్ కేంద్రాన్ని ‘దక్కన్ రేడియో’ అనటం పరిపాటి. నిజాం అభ్యర్థన మేరకు ఆలిండియా రేడియో సాంకేతికపరమైన సహకారాన్ని ఇచ్చింది. పోలీసు యాక్షన్ తర్వాత హైదరాబాద్ నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోతున్నట్టు ప్రకటన చేసినది కూడా ఈ దక్కన్ రేడియో, హైదరాబాద్ కేంద్రమే.
బ్రిటిష్ పాలనా కాలంలో హైదరాబాద్‌తో పాటు మైసూరు, తిరువాన్కూరు, బరోడా సంస్థానాలు రేడియో కేంద్రాలు ఏర్పాటయ్యాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ నాలుగు సంస్థానాల రేడియో కేంద్రాలు ఆలిండియా రేడియో వ్యవస్థతో కలిసిపోయాయి. ఈ నాలుగింటిలో హైదరాబాద్ సంస్థానపు దక్కన్ రేడియో మొదట ప్రారంభమైంది. ఎక్కువ కాలం ప్రసారాలు చేసింది కూడా ‘దక్కన్ రేడియో’ మాత్రమే.
దక్కన్ రేడియోలో ఉర్దూ ప్రధాన భాషగా ప్రసారాలు ఉన్నా తెలుగు, కన్నడ, మరాఠీ భాషల ప్రసారాలు కూడా కొనసాగేవి. ఈ దక్కన్ రేడియో నిజాం సమాచార అవసరాలు తీర్చుతూనే, బ్రిటిష్ వారికి అనుకూలంగా సాగుతూ ఉండేది. నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు సాగుతూనే, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కూడా ఉద్యమాలు సాగేవి. ఏ ఇతర భారతీయ సంస్థానపు రేడియో కేంద్రానికి లేని పరిస్థితి దక్కన్ రేడియోకు ఉండేది. ఈ రేడియో ప్రసారాలను విభేదిస్తూ, ఖండిస్తూ మరొక రేడియో కేంద్రం ఏర్పడింది. హైదరాబాద్ రాష్ట్రం సరిహద్దున, బ్రిటిష్ ఇండియా అంటే ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలోని కర్నూలు పట్టణం నుంచి ‘భాగ్యనగర్ రేడియో’. నిజాం నిరంకుశత్వాన్ని ఎదుర్కోవాలని వనపర్తి రఘునాథరెడ్డి 1947లో రేడియో ట్రాన్స్‌మీటర్‌ను తీసుకువచ్చారు. జయప్రకాష్ నారాయణ్ తోడ్పాటుతో బొంబాయి నుంచి శక్తివంతమైన ట్రాన్స్‌మీటర్‌ను వనపర్తి రాజా రామేశ్వరరావు తెప్పించారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో రహస్యంగా నడిచిన ఆజాద్ రేడియోకు సంబంధించిన ఒక ట్రాన్స్‌మీటర్ ఇదేనని భావిస్తారు.
పాగా పుల్లారెడ్డి (1919–2010) కీలక వ్యక్తిగా హైదరాబాద్ రాష్ట్రానికి సరిహద్దులో ఉండే కర్నూలు నుంచి ఈ రేడియో ప్రసారాలను నడిపించారు. జేగురుపాడు జమీందారు చంద్రశేఖర్‌రెడ్డి ఇంట్లో ఈ ట్రాన్స్‌మీటర్‌ను రహస్యంగా ఉంచి, ఆయన కుమారులు జనార్దన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి దానిని పర్యవేక్షించేవారు. రజాకార్ల దురాగతాలు, హైదరాబాద్ రాష్ట్రంలో కాంగ్రెస్ ఉద్యమం, పోలీస్ యాక్షన్ గురించి ప్రతిరోజూ సాయంకాలం 7 గంటల నుంచి 8 గంటల వరకు మూడు భాషల్లో వార్తలు ఇచ్చేవారు. గొట్టుముక్కల కృష్ణమూర్తి వార్తలను సేకరించేవారు. తెలుగు వార్తల బాధ్యతను గడియారం రామకృష్ణ శర్మ, ఇంగ్లిష్ వార్తలను కే. వెంకటరెడ్డి, ఉర్దూ వార్తలను వకీలు నాగప్ప చూసుకునేవారు. భాగ్యనగర్ రేడియో వంటి ప్రయోగం మనదేశంలో ఎక్కడా జరుగలేదని చెప్పటం అతిశయోక్తి కాదు. మహాత్మాగాంధీ హత్య వార్తను ప్రసారం చేసి 1948 జనవరి 30న ఈ రేడియో తన ప్రస్థానాన్ని ముగించింది. భారతదేశ రేడియో ప్రసార చరిత్రలో ఇటువంటి పోరాట చరిత్ర గల రేడియో కేంద్రం ఇది ఒక్కటే కావచ్చు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో రహస్యంగా సాగిన ‘ఆజాద్ రేడియో’ లేదా బ్రిటిష్‌వారు వ్యవహరించినట్టు ‘ఇల్లీగల్ రేడియో’ కొన్ని రోజులు మాత్రమే సేవలు అందించింది. ఆజాద్ రేడియోతో పోలిస్తే, భాగ్యనగర్ రేడియో ఏ రకంగా చూసినా ‘ఆర్గనైజ్డ్’గా సాగిందని చెప్పక తప్పదు. సమకాలీన సమాజ అవసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వాటిని తీర్చే రీతిలో సమాచారాన్ని వినోదంతో మేళవించి ఇవ్వటంలో వినుతికెక్కింది. విశిష్ట చరిత్ర కలిగిన దక్కన్ రేడియో, భాగ్యనగర్ రేడియో, ఆలిండియా రేడియో ఈ ప్రాంత గౌరవాన్ని ఇనుమడింపజేశాయి.

# నోరు.. అండర్ వేరూ.. ప్రతీ చోట కాపీ



ఉత్తర ప్రదేశ్ ఒకటి. ప్రస్తుతం అక్కడ పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి ఎంపిక పరీక్షలు జరుగుతున్నాయి.. ఉత్తరప్రదేశ్ పెద్ద రాష్ట్రం కాబట్టి సహజంగానే నిరుద్యోగ సమస్య అధికంగా ఉంటుంది. పైగా చాలా రోజుల తర్వాత అక్కడి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో భారీగానే నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.. ఇప్పటికే శారీరక దారుఢ్య పరీక్షలు పూర్తయ్యాయి. రాత పరీక్షలు నడుస్తున్నాయి. రాత పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించడానికి అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. పరీక్ష నిర్వహిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకు దారితీస్తోంది.ఉత్తర్ ప్రదేశ్ లోని జౌన్ పూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో నిర్వహించిన తనిఖీలు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. అక్కడ డిటెక్టర్ తో ప్రతి అభ్యర్థిని తనిఖీ చేస్తున్నారు. ఒక అభ్యర్థి తన అండర్వేర్లో ఫోన్ పెట్టుకుని వచ్చాడు. అది కాస్త డిటెక్టర్ ద్వారా చేసిన తనిఖీల్లో బయటపడింది. దీంతో అభ్యర్థులను ముందుగా అండర్వేర్లో డిటెక్టర్ పెట్టి పరీక్షిస్తున్నారు. ఆ తర్వాత దానిని నోట్లో కూడా పెడుతున్నారు. అండర్వేర్ నుంచి నోరు వరకు దేనిని వదలకుండా డిటెక్టర్ పెడుతుండడంతో అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటికి నోరు మెదపకపోయినప్పటికీ.. ఉద్యోగం కావాలి కాబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో దానిని తట్టుకుంటున్నారు.“ఉద్యోగం సాధించాలంటే కష్టపడాలి. అందులో తప్పులేదు. కానీ ఇలా అండర్వేర్ లో డిటెక్టర్ పెట్టి మళ్ళీ దానిని నోట్లో పెడితే దానిని ఏమనుకోవాలి.. అసలు ఇలా తనిఖీ చేస్తారా.. దీనిని తనిఖీ అంటారా.. ఇంతగనం ఇబ్బంది పెడితే ఎలా పరీక్ష రాయాలి. పరీక్ష రాయడానికి వచ్చిన వారంతా కూడా పేద, మధ్య తరగతివారే. వారికి ఉద్యోగం కావాలి కాబట్టి ఇదంతా భరిస్తున్నారు. కానీ ఇంత ఇబ్బంది పడుతూ ఉద్యోగం సాధించడం అవసరమా అనిపిస్తోందని” సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి పునాది





## అర్హులైన ప్రతి ఒక్క ఓటు పరిరక్షణే లక్ష్యం

## కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలి

## కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** మహేశ్వరం నియోజకవర్గంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్క ఓటు పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తుక్కుగూడలోని ఎస్ఎస్ఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గానికి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ ఎస్ఐఆర్ మాస్టర్ ట్రైనర్, విజయ డైరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరిగిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓటర్ల పేర్లు పెద్దఎత్తున తొలగించబడిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే పార్టీకి, ప్రజాస్వామ్యానికి నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎదురయ్యే అంశాలను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వివరంగా వివరిస్తూ, బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఆయన, అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. ఇంటింటి సర్వే సమయంలో ప్రజలతో మమేకమై వారి వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు జరిగేలా చూడాలని సూచించారు. అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, సమర్థత సాధించడంలో బీఎల్ఏల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించడం, కొత్త ఓటర్లను నమోదు చేయించడం, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా చూడడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు, లోపాలు లేదా అభ్యంతరకర అంశాలు గమనించినా వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. అవసరమైతే అప్పీల్ ప్రక్రియ ద్వారా న్యాయం సాధించే అవకాశాలు ఉన్నందున ప్రతి అంశాన్ని బాధ్యతగా పర్యవేక్షించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమంలో ఓటర్ల జాబితా పరిశీలన, సవరణల విధానం, ఇంటింటి సందర్శన కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం, ఎన్నికల సంఘం నిబంధనలు, అభ్యంతరాల పరిష్కార విధానం తదితర అంశాలపై గుత్తా అమిత్ రెడ్డి బీఎల్ఏలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ గజ్జల రామచంద్ర , సీనియర్ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ రావుల లింగం, జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అహ్మద్ బామ్, ఎంఎంసీ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్, సీనియర్ నాయకులు గిరి నాయక్, మదారి భాస్కర్, మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారానికి తుక్కుగూడ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలి :**

నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన ఎలాంటి సమస్యలు, సందేహాలు లేదా అభ్యంతరాలు ఉన్నా వెంటనే తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు. పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న సభ్యులు, బాధ్యులు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తారని తెలిపారు.

# పారిశుధ్య కార్మికులపై సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ జులుం

# కార్మికుల ఆందోళన

## అపురూప కాలనీలో నిలిచిన పారిశుధ్య సేవలు



**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** డివిజన్ పరిధిలోని అపురూప కాలనీ, ఎస్ఆర్ నాయక్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య సేవలు పూర్తిగా స్తంభించడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పారిశుధ్య ఎస్ఎఫ్ఏ ( సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్) మొగులయ్య వ్యవహార శైలికి నిరసనగా పారిశుధ్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం. స్థానికుల కథనం ప్రకారం.. ఎస్ఆర్ నాయక్ నగర్ కు చెందిన ఎస్ఎఫ్ఏ మొగులయ్య గత కొంతకాలంగా పారిశుధ్య కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు స్థానిక బీఆర్ఎస్ నాయకుడు గుబ్బల లక్ష్మీనారాయణ, ఎస్ ఆర్ నాయక్ నగర్ మాజీ అధ్యక్షుడు ఆలూరి వెంకట శేషాచారి దృష్టికి కార్మికులు తీసుకెళ్లినట్లు తెలిసింది. గత శనివారం ఉదయం విధులకు వచ్చిన 9 మంది పారిశుధ్య కార్మికులు కేవలం ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చారనే కారణంతో సూపర్వైజర్ మొగులయ్య వారికి హాజరు నమోదు చేయకుండా ఇంటికి పంపించినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. దీంతో అపురూప కాలనీతో పాటు ఎస్ ఆర్ నాయక్ నగర్ ప్రాంతాల్లో నిర్వహించాల్సిన పారిశుధ్య పనులు నిలిచిపోయాయి. కార్మికులు విధులకు దూరంగా ఉండటంతో చెత్త సేకరణ, వీధుల పరిశుభ్రత పనులు జరగక కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య పనులు నిలిచిపోవడం ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక మరోవైపు, హాజరు నమోదు చేయాలంటే నెలనెలా మామూలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఏ కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై లక్ష్మీనారాయణ, వెంకట శేషాచారి, పి.వి. భాస్కర్ రెడ్డి కలిసి జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసి, పరిస్థితిని వివరించినట్లు సమాచారం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సమస్యను పరిష్కరించాలని, ఎస్ఎఫ్ఏ వ్యవహారంపై కూడా సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అవసరమైతే సంబంధిత సూపర్వైజర్ ను మార్చి, పారిశుధ్య సేవలు సజావుగా కొనసాగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# కాళీమాత దర్శనానికి పోటెత్తిన భక్తజనం

# ఫలక్‌నుమాలో అమావాస్య సందడి





**మన తొలివెలుగు, చాంద్రాయణగుట్ట ప్రతినిధి నార్కెట్‌పల్లి శైలేష్ కుమార్ :** అమావాస్య సందర్భంగా ఫలక్‌నుమా కాళీమాత ఆలయం వద్ద వేలాది మంది భక్తులు బారులు తీరారు. తెల్లవారుజాము నుంచే చాంద్రాయణగుట్ట చౌరస్తా నుండి భక్తులు లైన్లో గంటల తరబడి వేచి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య రోజు కాళీమాతను దర్శించుకుంటే కోరికలు తీరుతాయనే నమ్మకంతో హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం వద్ద భక్తుల రద్దీతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలో నిమగ్నమయ్యారు. రాత్రి 11 గంటల వరకు కూడా భక్తుల రాక సాగుతుందని చెప్పుకొచ్చారు. ప్రత్యేక పూజలు, హారతులతో అమావాస్య వేడుకలు ఘనంగా ముగిశాయి.

**భక్తుల ఆవేదన**

వాలంటీర్‌గా చలామణి అవుతూ భక్తుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దర్శనం త్వరగా చేయిస్తా, ప్రత్యేక పూజ చేయిస్తా అని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులను టార్గెట్ చేసి, కమిటీ వాలంటీర్‌నని ప్రత్యేక దర్శనం, అర్చన పేరుతో ? 100 నుంచి ? 500 వరకు వసూలు చేస్తున్నట్లు పలువురు ఆరోపించారు. దర్శనం తరావత బొట్టు పెట్టాలన్న, దారం కట్టాలన్న , నిమ్మకాయలు ఇవ్వాలన్న చేతులు తడపాక తప్పదంటున్నారు, కానీ ఆలయ సిబ్బంది దీని గురించి ఏమీ పట్టించుకోవడం లేదు అని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మోసాలు ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని, భక్తులు భయపడి రావడం మానేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి క్యూ లైన్స్ లోనే ఉండడం జరుగుతున్న తెలిసిన వాళ్ళను ముందు నుండి పంపడం జరుగుతుందని భక్తులు మండిపడుతున్నారు. ఆలయ అధికారులు వెంటనే స్పందించి, నకిలీ వాలంటీర్లను గుర్తించి, భక్తుల నుంచి డబ్బులు వసూలు చేసేవారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై చాంద్రాయణగుట్ట పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ కు ధీటుగా.. గవర్నమెంట్ స్కూల్స్

## తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని లేమూర్ గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఎ. తిరుమల దేవి కోరారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శామగడ్డ కాలనీలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ బడులలో చదువు.. మీ పిల్లల జీవితానికి వెలుగు.. అనే నినాదంతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లేమూర్ గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను వివరించారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పూజ శివప్రసాద్, గుల్వి కృష్ణ, ప్రమీల సుకుమార్, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎ. తిరుమల దేవి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న విద్యా ప్రమాణాలు, సౌకర్యాలు ప్రత్యేక కార్యక్రమాల గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులు తరగతి గదిలోకి కొత్త ఉత్సాహంతో అడుగు పెట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. క్రమ శిక్షణతో చదువుకొని ఉజ్వల భవిష్యత్ సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి కి, వార్డు సభ్యులు పూజ శివప్రసాద్, గుల్వి కృష్ణ , ప్రమీల సుకుమార్ కి, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి సహకారంతో ప్రజా సమస్యలు తీర్చటమే తన ప్రథమ కర్తవ్యమని టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్ రెడ్డి తెలిపారు. ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్ అయోధ్య నగర్ కాలనీ లో పలు సమస్యలవల్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను కాలనీ అసోసియేషన్ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన కాలనీలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు, డ్రైనేజీ తదితర సమస్యలను సామిడి గోపాల్ రెడ్డికి స్థానికులు విన్నవించుకున్నారు. ప్రజల సమస్యలను విన్న ఆయన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిస్కారం చూపుతానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ముఖ్య సలహాదారులు బళ్లారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వేముల రాము, మాజీ ప్రధాన కార్యదర్శి కూర రమేష్, ఉపాధ్యక్షులు కృష్ణ మూర్తి, భాస్కర్రావు, మహేందర్ గౌడ్ కమిటీ సభ్యులు యాదగిరిరావు, అడపా రవి, సుదర్శనగౌడ్, ఉదయ్ కాంగ్రెస్ నేతలు కాంటెస్టెడ్ కార్పొరేటర్ నక్క బాలకృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడివేముల కృష్ణ, గుడేటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## విద్యుత్ శాఖ ఏడిఇ కే. రాజు



**మన తొలివెలుగు, చాంద్రాయణగుట్ట, ప్రతినిధి నార్కెట్‌పల్లి శైలేష్ కుమార్** నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫలక్ నుమా జోన్ విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ అడిషనల్ డివిజినల్ ఇంజనీర్ (ఏడిఇ) కే. రాజు సూచించారు. కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో వెళ్ళొద్దని, తెగిపోయిన వైర్ల దగ్గరకు, నీరు నిల్వ ఉన్న చోట విద్యుత్ లీకేజ్ ప్రమాదం ఎక్కువ ఉంటుందని, వర్షంలో తడిచిన చేతులతో స్విచ్ బోర్డులు, ప్లగ్లు ముట్టుకోవడం ప్రమాదకరమని, పిల్లలను ఒంటరిగా బయటకు పంపొద్దని ఆయన సూచించారు. కరెంట్ స్తంభాల సమీపంలో గమనిస్తూ నడవడం మంచిదని, ట్రాన్స్ ఫారంలో మంటలు, మెరుపుల కనిపిస్తే, ఏదైనా సమస్య ఉంటే చుట్టూ పక్కన ఉన్న వైర్లు తెగిపోయి ఉంటే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఎఫ్ఓసి) చాంద్రాయణగుట్ట- 8712470812, ఏఇ 8712470723, ఫలక్ నుమా- 8712470811, ఏఇ 8712470811, చిత్రినాన- 8712570813, ఏఇ 8712470725, మీ యొక్క ఏరియాకి సంబంధించిన నంబర్లకు ఫిర్యాదు చేయాలని, సిబ్బంది వెంటనే మరమ్మతులు చేస్తారని, విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే 1912 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రజలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# జనావాసాల మధ్య ఫ్యాక్టరీ.. ప్రజల భద్రతపై ఆందోళన






**నివాసాల మధ్య ఫ్యాక్టరీపై కాలనీవాసుల ఆగ్రహం**
**సర్కిల్--3 నుంచి కమిషనర్ వరకు ఫిర్యాదుల పరంపర..**
**తక్షణం చర్యలకు కమిషనర్ ఆదేశాల**
**తక్షణ చర్యలు తీసుకోవాలంటూ కమిషనర్‌కు ప్రజల డిమాండ్**

**మన తొలివెలుగు, కూకట్ పల్లి ప్రతినిధి మొహమ్మద్ హబీబ్ :** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ మణికంఠ కాలనీలో నివాసాల మధ్య కొనసాగుతున్న తయారీ యూనిట్ వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. సీట్ కవర్లు, హెల్మెట్ల తయారీ వంటి కార్యకలాపాలు నివాస ప్రాంతంలో (ఫ్యాక్టరీ) కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం సికింద్రాబాద్‌లోని ఓల్డ్ బోయిన్ పల్లి సర్కిల్--3 మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్‌కు కాలనీవాసులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయితే ఆ ఫిర్యాదుపై తగిన స్థాయిలో చర్యలు లేకపోవడంతో అసంతృప్తి చెందిన ప్రజలు, సోమవారం నేరుగా ప్రజావాణిలో మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి మరోసారి లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. ఫిర్యాదును పరిశీలించిన కమిషనర్ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఇలాంటి కార్యకలాపాలపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టమైన సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అన్ని అనుమతులు, భవన వినియోగ నిబంధనలు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, కాలుష్య నియంత్రణ అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాలను పూర్తిగా పరిశీలించాలని ఆదేశించినట్లు వెల్లడైంది. అయితే వరుస ఫిర్యాదుల తర్వాత మాత్రమే స్పందన రావడంపై కాలనీవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం చిన్న సమస్య కాదు.. ప్రజల ప్రాణాలకు సంబంధించిన భద్రతా అంశం అంటూ వారు హెచ్చరిస్తున్నారు. ఏ క్షణంలోనైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, అగ్నిప్రమాదం లేదా విద్యుత్ లోపం వంటి ఘటనలు జరిగితే భారీ నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతాల్లో పరిశ్రమల తరహా కార్యకలాపాలు ఎలా అనుమతులు పొందుతున్నారు.? అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనుమతుల ప్రక్రియపై కూడా స్పష్టత ఇవ్వాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. తక్షణంగా ఫ్యాక్టరీ యూనిట్ కార్యకలాపాలను నిలిపివేసి, పూర్తి స్థాయి విచారణ జరపాలని, నిబంధనల ఉల్లంఘనలు తేలితే చట్టపకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## 50 ఏళ్లుగా ఖాళీగా ఉన్న స్థలంలో బస్తీ దవాఖాన నిర్మించాలి

**ప్రజావాణిలో వినతి**




**మన తొలివెలుగు, గోషామహల్ రిపోర్టర్ సంకర్షణ :** గోషామహల్ నియోజకవర్గంలోని బేగంబజార్ ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బస్తీ దవాఖాన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ప్రజావాణి సందర్భంగా హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో గౌరవ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) శ్రీదేవిని కలిసి గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం సతీష్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బద్దం సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. బేగంబజార్ ప్రాంతం జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతమని, అక్కడ నివసించే వేలాది మంది ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఈ ప్రాంతంలో గత ఐదు దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న స్థలం నిరుపయోగంగా ఉండటంతో పాటు కొంత మంది ఆక్రమణలకు పాల్పడే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు. ఆ స్థలాన్ని ప్రభుత్వ పరంగా స్వాధీనం చేసుకుని బస్తీ దవాఖాన నిర్మిస్తే స్థానిక ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు, మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఆరోగ్య సదుపాయాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. గోషామహల్ నియోజకవర్గంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు, ఆరోగ్య సేవల విస్తరణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. బేగంబజార్ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు తక్షణమే స్థల పరిశీలన నిర్వహించి బస్తీ దవాఖాన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్యను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.

# దోపిడీ గడీలో బందీగా మారిన విద్య

**జూన్ 15 నుంచి పునః ప్రారంభమైన పాఠశాలలు**
**మొదలైన ప్రైవేట్ స్కూల్లో వ్యాపార దోపిడీ..!**
**విద్యా వ్యాపారంపై మరోసారి ప్రజా ఆగ్రహం**
**ఫీజుల పేరిట మళ్లీ ప్రారంభమైన వసూళ్ల పర్వం..**
**తల్లిదండ్రులపై విద్యా సంవత్సర ప్రారంభంలోనే ఆర్థిక ఒత్తిడి**
**పుస్తకాలు,యూనిఫామ్‌ల పేరుతో అదనపు భారాలు**
**అనుమతులు..నిబంధనలపై మళ్లీ తలెత్తుతున్న ప్రశ్నలు..!**
**అధికారుల నిశ్శబ్దంపై పెరుగుతున్న విమర్శలు**




**మన తొలివెలుగు, కూకట్‌పల్లి ప్రతినిధి మొహమ్మద్ హబీబ్ :** విద్య అనేది సమాజాన్ని నిర్మించే పవిత్ర వ్యవస్థ. ఉపాధ్యాయుడు అంటే మార్గదర్శి. పాఠశాల అంటే భవిష్యత్తు నిర్మాణ శాల.. ముఖ్యంగా జూన్ 15 సోమవారం నుంచి తెలంగాణలో అన్ని పాఠశాలలు పునప్రారంభంతో ప్రైవేట్ స్కూళ్ల చుట్టూ ఫీజుల వసూళ్ల దోపిడీ మళ్లీ ప్రారంభమైంది అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే తల్లిదండ్రులు పాఠశాలల వద్ద క్యూ కడుతున్నా, చదువు కంటే ముందు ఫీజుల జాబితాలు, పుస్తకాల జాబితాలు, యూనిఫామ్ నిబంధనలు వారిని ఆందోళనకు గురిచేస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫీజుల పేరిట మళ్లీ భారమైన వసూళ్లు**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వ్యవస్థపై మళ్లీ తీవ్ర చర్చ మొదలైంది. అడ్మిషన్ ఫీజు నుంచి ట్యూషన్ ఫీజు వరకు, యాక్టివిటీ ఛార్జీలు నుంచి స్మార్ట్ క్లాస్ ఫీజుల వరకు అనేక పేర్లతో వసూళ్లు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒక విద్యార్థి చదువు కోసం చెల్లిస్తున్న మొత్తం కొన్ని కుటుంబాల నెలల ఆదాయానికి సమానమవుతోందని వాపోతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేయడం, పొదుపులు ఖర్చు చేయడం, కొందరు బంగారం తాకట్టు పెట్టే పరిస్థితి కూడా ఏర్పడుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అనుమతులు ఒకలా... నిర్వహణ మరోలా..?**

కొన్ని పాఠశాలల అనుమతుల విషయంలో స్పష్టత లేదని ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఒక స్థాయి వరకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ, అంతకంటే ఎక్కువ తరగతులు కొనసాగుతున్నాయని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నిబంధనలు ఎవరు అమలు చేస్తున్నారు? తనిఖీలు నిజంగా జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు తల్లిదండ్రుల నుంచే కాకుండా సామాజిక వర్గాల నుంచి కూడా వినిపిస్తున్నాయి.

**పుస్తకాలు..యూనిఫామ్ వ్యాపారం**

విద్యార్థుల పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌ల వ్యవహారం మరోసారి వివాదంగా మారింది. కొన్ని పాఠశాలలు నిర్దిష్ట దుకాణాలను సూచించడం లేదా పాఠశాలలోనే విక్రయించడం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. మార్కెట్ ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయాలు జరుగుతున్నాయని, విద్యార్థుల అవసరాలను ఆదాయ మార్గాలుగా మార్చుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ పాఠశాలలు తగ్గుతుండగా... ప్రైవేట్ పాఠశాలలు పెరిగిపోతున్నాయి**

ప్రభుత్వ పాఠశాలల సంఖ్య, మౌలిక సదుపాయాలపై ప్రశ్నలు కొనసాగుతుండగా, ప్రైవేట్ పాఠశాలల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనంగా ఉండటమే ప్రైవేట్ పాఠశాలల విస్తరణకు కారణమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. నాణ్యమైన బోధన ప్రభుత్వ పాఠశాలల్లో అందితే, తల్లిదండ్రులు ప్రైవేట్ వైపు మొగ్గు చూపాల్సిన అవసరం తగ్గుతుందని వారు అంటున్నారు.

**ఫిర్యాదులు పెరుగుతున్నా... చర్యలు ఎక్కడ..?**

అధిక ఫీజులు, నిబంధనల ఉల్లంఘనలు, పుస్తకాల వ్యాపారం వంటి అంశాలపై అనేక ఫిర్యాదులు ఉన్నప్పటికీ, వాటిపై తీసుకున్న చర్యలు ప్రజలకు తెలియడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు నిజమైతే చర్యలు ఎందుకు లేవు? నిజం కాకపోతే స్పష్టత ఎందుకు ఇవ్వడం లేదు? అనే ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి.

**బాలానగర్ విద్యాశాఖపై ప్రశ్నల వర్షం..?**

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా పరిధిలో బాలానగర్ విద్యాశాఖ కార్యాలయం పనితీరుపై కూడా విమర్శలు పెరుగుతున్నాయి. ఎన్ని తనిఖీలు జరిగాయి? ఎన్ని నోటీసులు ఇచ్చారు? ఎన్ని అక్రమాలు గుర్తించారు? అనే వివరాలు ప్రజలకు అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. విద్య అనేది భవిష్యత్తు నిర్మాణం. అలాంటి వ్యవస్థలో అక్రమాలు, దోపిడీ, నిబంధనల ఉల్లంఘనలకు చోటు ఉండకూడదని సామాజిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రుల కష్టార్జిత సంపాదనను భారం చేయకుండా, విద్యార్థుల భవిష్యత్తును కాపాడే విధంగా కఠిన చర్యలు అవసరమని డిమాండ్ వినిపిస్తోంది.

**ఇది కేవలం కథనం కాదు..**
**ప్రజా ఉద్యమానికి సంకేతం**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలల వ్యవహారం, ఫీజుల భారాలు, పుస్తకాల వ్యాపారం, అనుమతుల వివాదాలు వంటి అంశాలపై మరింత లోతైన పరిశీలన కొనసాగుతోంది. ఈ ఆరోపణల్లో నిజం ఎంత? వ్యవస్థలో లోపాలు ఎక్కడ ఉన్నాయి? అధికారుల స్పందన ఏమిటి? అనే అంశాలపై ఆధారాలతో కూడిన ప్రత్యేక కథనాలు ప్రతి సోమవారం, మన తొలివెలుగు సంచికలో కొనసాగనున్నాయి. జూన్ 15 సోమవారం నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కాదు.. విద్యా భారాల కొత్త దశ ప్రారంభమైంది అనే ఆరోపణలు ఇప్పుడు కూకట్‌పల్లి విద్యా వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి.

## బోనంతో వినూత్నంగా బడిబాట కార్యక్రమ ప్రచారం

**మండలంలో 10 తరగతిలో మూడవ ర్యాంకు వచ్చిన శశాంక్ కు సన్మానం**




**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రతినిధి జంగిటి రవీందర్ :** యాదగిరిగుట్ట మండలం పెద్దకొందుకూరు గ్రామంలో భీమగాని తేజస్వీని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ లు భీమగాని మాధవి, రాములు గౌడ్ లు గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమంలో భాగంగా వినూత్నంగా భీమగాని రాములు "బోనం" ఎత్తుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ గ్రామంలో వార్డు వార్డులోని ఇల్లు ఇల్లు తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ఉచితంగా దుస్తులు, భోజనం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యార్థిని, విద్యార్థులకు చదువును బోధిస్తారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేరిపించి చదివించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థిని, విద్యార్థులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు పేరుతో ఖర్చు తగ్గించుకోవాలని కోరుతున్నారని అదేవిధంగా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే లక్షలాది రూపాయలు తల్లిదండ్రులకు మిగులుతాయని నాణ్యమైన విద్య అందుతుందని ప్రచారం చేయాలని సూచించారు. గతంలో తాను పెద్దకందుకూరు గ్రామంలో ఎన్నారైల (దాతల) సహకారంతో పాటు తన సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలకు పక్కా భవనాన్ని నిర్మించానని తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు మండలంలో మూడు ర్యాంకు వచ్చిన బూడిద శశాంక్ గౌడ్ ను చాలువాలతో సన్మానించి, 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం భీమగాని తేజస్వీని ఫౌండేషన్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. బడి బాట కార్యక్రమంలో "బోనం" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న మాజీ సర్పంచ్ భీమగాని రాములు మాధవి గౌడ్ లను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమం జిల్లాకు ఆదర్శవంతంగా ఉంటుందని తెలిపారు.

## శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయంకు పోటెత్తిన భక్తులు

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం

**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ప్రతినిధి జంగిటి రవీందర్ :** పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో అమావాస్య సోమవారం సందర్భంగా, ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరీ రాజు, ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమావాస్య పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అలాగే ప్రతి సోమవారం నిత్య అన్న ప్రసాదం వితరణ సందర్భంగా అన్న ప్రసాద దాతలు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ పిఏ, బోరెడ్డి సంతోష్ రెడ్డి శిరీష ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే జీనియస్ స్కూల్ నుండి గుడి వరకు వచ్చే దారిలో పెద్దబావి కల్వర్టు పనులను వెంటనే మరమ్మతులు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా పూర్తి చేయాలని హెచ్ఎండిఏ, అధికారులతో మాట్లాడి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పురపాలక సంఘం చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శెట్టి మంజుల వెంకటేశ్వర్లు, భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, పురపాలక సంఘం కౌన్సిలర్లు చల్ల గురువుల కృష్ణవేణి రఘుబాబు,



జంగిటి వినోద్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కాకునూరి మహేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్, ఆలయ కమిటీ డైరెక్టర్ స్వాతి దేవేందర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న పిఎఫ్ బకాయిలను వెంటనే జమ చేయాలి

**ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఏసురత్నం**



**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** నిజాంపేట్ సర్కిల్లో పని చేసే కార్మికులకు గత ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న పిఎఫ్ బకాయిలు వెంటనే చెలించాలని, ప్రతి సంవత్సరం కార్మికులకు ఇచ్చే వర్ష కాలం కిట్ వెంటనే ఇవ్వాలని, ఇతర సమస్యల పై సీఎంసీ, నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ షాబీర్ అలీ కీ ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం వినతిపత్రం అందజేశారు . అనంతరం ఏసు రత్నం, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కార్మికులకు ఇచ్చే రేయిన్ కోర్టు, సబ్బులు, నూనె, గ్లౌజులు, యూనిఫామ్ డ్రస్, చెప్పులతో కూడిన కిట్ వెంటనే ఇవ్వాలని, గత ఏడు నెలలుగా పిఎఫ్ బకాయలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే చెలించాలని, గత నెల కార్మికులకు జీతంలో కొంత కోత విధించిరాని వాటిని వెంటనే సరిచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నకంటి దస్తగిరి, బక్క మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో జీడిమెట్ల డివిజన్ సమస్యలపై వినతి పత్రం



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** ప్రజావాణి కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ కి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి జీడిమెట్ల డివిజన్‌లో ఉన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రధాన రహదారులపై ఉన్న గుంతలను పూడ్చి ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని, రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, కాలనీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్ర వాతావరణాన్ని కల్పించాలని కోరారు. అలాగే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణ కోసం కాలనీలలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.కాలనీలలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, వర్షాకాల అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు గోదావరి హోమ్స్ వార్డ్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరారు. అదే విధంగా సుచిత్ర వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, మహానగర్ కాలనీలోని పార్కులో కూడా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి యువత, మహిళలు, వృద్ధులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎల్లగౌడ్, మహానగర్ కాలనీ అధ్యక్షులు కుమార్, రాంచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సంక్షోభంపై ప్రగతినగర్ వాటర్ వర్క్స్ వద్ద ధర్నా






**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యల పరిష్కారం కోసం సోమవారం ప్రగతి నగర్ వాటర్ వర్క్స్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద స్థానిక ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, నిజాంపేట్ సర్కిల్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా సందర్భంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు జనరల్ మేనేజర్ నాగ పరిమళ , డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్ రెడ్డి అక్కడికి చేరుకుని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని తాగునీటి కొరత, కనీస బిల్లుల వసూళ్లు, ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలు, పైప్‌లైన్ లీకేజీలు, సిబ్బంది కొరత, నీటి సరఫరాలో లోపాలు తదితర అంశాలపై సమగ్ర వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.నిజాంపేట్ సర్కిల్‌లో సుమారు 5 లక్షల జనాభా నివసిస్తున్నప్పటికీ, జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరా జరగడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 3 నుండి 5 కోట్ల లీటర్ల నీటి అవసరం ఉండగా, ప్రస్తుతం సరఫరా అవుతున్న నీరు చాలా తక్కువగా ఉందని తెలిపారు. గత పదేళ్లుగా ట్రాన్స్‌మిషన్ అలొకేషన్ ఆర్డర్ పెంచకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. అలాగే వారానికి ఒక్కసారి మాత్రమే నీటి సరఫరా చేస్తున్నప్పటికీ కనీస బిల్లులు వసూలు చేయడం అన్యాయమని, ప్రజలకు తాగునీరు అందకపోయినా ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలు కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజలు మరియు జేఏసీ ప్రతినిధులు క్రింది ప్రధాన డిమాండ్లను అధికారుల ముందుంచారు.ప్రగతి నగర్ ప్రాంతానికి రోజుకు కనీసం 1 కోటి లీటర్ల తాగునీటి సరఫరా చేయాలని,నిజాంపేట్ -- బాచుపల్లి ప్రాంతాలకు రోజుకు కనీసం 2 కోట్ల లీటర్ల నీటి సరఫరా చేయాలని కోరారు.అదనంగా రెండు 20 మీా సామర్థ్యం గల నీటి నిల్వ ట్యాంకులను నిర్మించాలని రోజు విడిచి రోజు అయినా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కనీస బిల్లుల విధానాన్ని పునఃసమీక్షించాలని వారు అధికారులను కోరారు.ట్యాంకర్ల ద్వారా నీటి విక్రయాలపై విచారణ జరపాలని,నిజాంపేట్ సర్కిల్‌కు కనీసం నీటి సరఫరా కోసం అవసరమైన మంజూరు చేయాలని,పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచి లీకేజీల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు.అయితే వారం రోజుల్లోగా సమస్యల పరిష్కారానికి స్పష్టమైన చర్యలు ప్రారంభించకపోతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## కిషన్ రెడ్డికి మోడీ శుభాకాంక్షలు

**హైదరాబాద్ :** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం ఆయన చేస్తున్న కృషి దేశ పురోగతికి దోహదపడుతోందని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు కూడా కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్ నాయకులపై దాడులు

**ఖండించిన డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్**



**మన తొలివెలుగు , కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ.రమేష్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు కుమ్మక్కై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులపై భౌతిక దాడులు చేయడం అత్యంత దురదృష్టకరమని జీహెచ్ఎంసీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. నెహ్రూ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిరోజ్ గారికి 219 సర్వే నంబర్‌లో గత 30 సంవత్సరాలుగా ఉన్న సొంత భూమికి సంబంధించి వాస్తవాలను పక్కనపెట్టి, తప్పుడు సర్వే నంబర్లను సృష్టించి ప్రభుత్వ భూమిగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. కొందరు రాజకీయ నాయకులు అధికారులను తప్పుదారి పట్టిస్తూ బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేసే కుట్రకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొందరు బీజేపీ నాయకులకు బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని, అదే వారికి జీవనోపాధిగా మారిందని విమర్శించారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా వాస్తవాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య మాత్రమేనని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ నగదు పురస్కారం

**పంపిణీ చేసిన పాతబస్తీ మున్నూరు కాపు సంఘం**




**మన తొలివెలుగు, ?హైదరాబాద్ బ్యూరో:** పాతబస్తీ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఛత్రినాక లోని ఆర్.డీ కన్వెన్షన్ హాల్‌లో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ, ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు గంప చంద్రమోహన్, జేఎన్‌టీయూ (కూకట్‌పల్లి) ప్రొఫెసర్ ఎం. నాగరత్న, సంతోష్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోలా సత్యనారాయణ, కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పుప్పాల అనిల్ కుమార్ పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. వ్యాపారవేత్తలు అగురు కుమార్, అగురు దీపక్ ప్రత్యేక ఆహ్వానితులై విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు మెరిట్ అవార్డ్స్ ని అందజేశారు. విద్యార్థులు మాట్లాడుతూ.. మాకు ప్రోత్సాహం కలిగిస్తే మేము ఎయిమ్స్ తో పాటు చార్టెడ్ అకౌంటెంట్ , యుపిఎస్సి లో కూడా ప్రతిభ సాధిస్తామని పేర్కొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షులు ఆరె దత్తు, ప్రధాన కార్యదర్శి గడ్డి పాంచ జన్యం, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు , తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి డాన్స్ కాంపిటీషన్లో జగిత్యాల జిల్లా బాలికకు ద్వితీయ బహుమతి

**జగిత్యాల :** సికింద్రాబాద్లోని హరిహర కళాభవన్లో సినిమా కొరియోగ్రాఫర్ జీ శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో 'నువ్వా నేనా' అనే టైటిల్ తో డాన్స్ కాంపిటీషన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి డాన్సర్లు పాల్గొని తమ ప్రతిభను చాటారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎన్‌డీఎస్ డాన్స్ అకాడమీ నుంచి మౌళి ఠాకూర్ సీనియర్ సోలో వెస్టర్న్ క్యాటగిరిలో పాల్గొని ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు బాలికకు మెమొంటోను, నగదు బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఫేమస్ సినిమా కొరియోగ్రాఫర్లు జానీ మాస్టర్, నగేష్, కృష్ణ జగిత్యాలకు చెందిన ఎండీఎస్ డాన్స్ అకాడమీ మాస్టర్లు మణిదీప్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బొగ్గు గనులు తీసుకొస్తే లక్షకు ఉద్యోగాలు వస్తాయి: కల్వకుంట్ల కవిత

**మంచిర్యాల :** తెలంగాణ రక్షణ సేన చేపట్టిన "బొగ్గుబాయి" కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మైన్-1ను సందర్శించారు. అక్కడ సింగరేణి కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన గేటు మీటింగ్‌లో ఆమె రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రాంతాలకు వచ్చి వినతిపత్రాలు ఇస్తూ కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కార్మికులకు హక్కుగా రావాల్సిన డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త బొగ్గు గనులు తీసుకొస్తే లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు సృష్టించవచ్చని, కానీ ప్రభుత్వం అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను మూసివేసి ఓపెన్ కాస్ట్‌లను పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సంస్థకు బకాయి ఉన్న రూ. 50 వేల కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ముట్టడి తర్వాతే నెలకు రెండుసార్లు జరగాల్సిన మెడికల్ బోర్డులను నిర్వహించే పరిస్థితి

## త్రాగునీటి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్**





**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణ నగర్, బాల్ రెడ్డి నగర్ లలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ అధికారులతో పర్యటించి మౌలిక వసతుల కల్పనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా.. త్రాగునీటిలో మురుగునీరు కలవడంతో త్రాగడానికి నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని కాలనీ బస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో లో-ప్రెజర్ తో నీటిని సరఫరా చేయడం మూలంగా త్రాగడానికి నీళ్లు సరిపోక నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యేకు రామకృష్ణ నగర్ కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. అదేవిధంగా బాల్ రెడ్డి నగర్ లో లో- ప్రెజర్ తో త్రాగునీటి సరఫరా అవడంవల్ల తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కాలనీలో పెండింగ్ లో సీసీ రోడ్డు పనులను చేపట్టడంతో పాటు కాలనీ పార్క్ వద్ద విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే ని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ మాట్లాడుతూ.. వేసవికాలంలో త్రాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లో- ప్రెజర్ తో నీటిని సరఫరా చేయడం వల్ల కాలనీలోని చివరి ఇంటి వరకు నీరు అందడం లేదని, తాగునీటి సరఫరాను మెరుగుపరిచేలా చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ భద్రు, వాటర్ వర్క్స్ డీజీఎం ప్రసాద్ రావు, ఇంజనీరింగ్ ఏఈ గోపాలకృష్ణ, ఎలక్ట్రికల్ రవీందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు కిషన్ రావు, సూర్య ప్రభ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్ల కంటి బాలయ్య, ఎండి.నజీరుద్దీన్, రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, దిలీప్ గౌడ్, కొత్త నరసింహారెడ్డి, రామకృష్ణ నగర్ కాలనీవాసులు కనకయ్య, శ్యామ్, రమేష్, ప్రసాద్, సాగర్ రాములు, సాయిలు, బాల్ రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుర్గా రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, లక్ష్మయ్య, ప్రసాద్, వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, భాను, కృష్ణ, బి. కృష్ణమూర్తి చారి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## కైలాశేశ్వరుడి సేవలో ఎమ్మెల్యే



**మన తొలివెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్** గాజులరామారం డివిజన్ మాదేవపురంలోని కైలాష్ హిల్స్ లోని కైలాశేశ్వరుడిని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు సందేశ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు యాదయ్య, దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు భాస్కర మూర్తి, వసంత బాబు, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మూసాఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, తారా సింగ్, మసూద్, చిన్న చౌదరి, రాములు గౌడ్, దూలప్ప, నవీన్ దండుగుల, ప్రసాద్, శ్రవణ్, గౌస్, జునైద్, సయ్యద్ రంజాన్, భాస్కర్ ముదిరాజ్, రవికిరణ్ యాదవ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, చేపట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట



**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని ముగ్ధాంనగర్ లో మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ రేణుక, బీఆర్ఎస్ నాయకులు శశికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల పేరును నమోదు చేసుకొని వారి బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారం తో పాటు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సూపర్వైజర్ శ్రీదేవి, కాంగ్రెస్ నాయకురాలు వరమ్మ, బి ఆర్ ఎస్ మహిళలు నాయకులు అండాలు, సుశీల, అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, రేణుక, సత్యలక్ష్మి, శ్యామల, ఉమారాణి, సంతోషి, తదితరులు పాల్గొన్నారు.



# మూలాలను మరిచిపోను

పబ్బుల్లో, నైట్ పార్టీల్లో ఎంజాయ్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపే సెలబ్రిటీలు చాలామంది ఉన్నారు. కానీ మంగళూరు భామ శ్రీనిధి శెట్టి అలాంటి వాటికి పూర్తి వ్యతిరేకం. క్లబ్‌లు, పబ్‌ల కన్నా, దేవాలయాల సందర్శనలోనే ఎక్కువ ఆనందం ఉంటుందని, ఖాళీ టైమ్‌లో ఈషా ఫౌండేషన్‌కి వెళ్లి మెడిటేషన్ చేయడంలో ఉన్నంత ఆనందం మరెక్కడా దొరకదని శ్రీనిధి అంటున్నది. ఇంకా ఆమె మాట్లాడుతూ 'నా తల్లిదండ్రులు క్రమశిక్షణతో నన్ను పెంచారు. బాగా చదివించారు. యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నన్ను మోడలింగ్ సినిమాలవైపు తీసుకొచ్చింది. నేను ఈ రోజు ఎంతటి స్టార్‌ని అయినా కావచ్చు. కానీ మూలాలను మాత్రం మరిచిపోను. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సంస్కారాన్ని వదులు కోను' అంటూ చెప్పుకొచ్చింది శ్రీనిధి శెట్టి.



# కన్నీళ్లు పెట్టించే కథ

విజయ్ ఆంటోని, స్వాసిక జంటగా నటిస్తున్న చిత్రం 'వంద దేవుళ్లు'. రైతు నేపథ్య కథాంశమిది. శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రామాంజనేయులు జవ్వాజి నిర్మించారు. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు నిహారిక కొణిదెల, త్రినాథరావు నక్కిన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. 'బిచ్చగాడు' సినిమాతో దర్శకుడు శశి తనకు కొత్త జీవితాన్నిచ్చాడని, ఆ సినిమా తరహాలోనే 'వందదేవుళ్లు' భావోద్వేగభరితంగా సాగుతుందని, ఈ కథ విని కన్నీళ్లను ఆపుకోలేకపోయానని విజయ్ ఆంటోని అన్నారు. 'బిచ్చగాడు' కంటే గొప్పగా చిత్రాన్ని తీశారని నిహారిక కొణిదెల ప్రశంసించింది. "తల్లీకొడుకుల కథ ఇది. 'బిచ్చగాడు' కథకు పూర్తి భిన్నంగా ఉంటుంది. హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయి. ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అవుతుంది' అని దర్శకుడు శశి తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: బాలాజీ శ్రీరామ్, నిర్మాత: రామాంజనేయులు జవ్వాజి, దర్శకత్వం: శశి.

# రవితేజ పాంచ్ పటాకా

హిట్లు, ఫ్లాపుల గురించి పట్టించుకోకుండా వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తుంటారు అగ్ర హీరో రవితేజ. ఈ క్రమంలోనే 'ధమాకా' లాంటి భారీ విజయాలు ఆయన ఖాతాలో పడుతుంటాయి. నిజానికి 'ధమాకా' తర్వాత ఆయనకు సరైన విజయం లేదు. అయినా ఆయన డైరీ మాత్రం ఎప్పుడూ ఫుల్‌గానే ఉంటుంది. ప్రస్తుతం 'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తండ్రీ,కూతుళ్ల అనుబంధమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది. దీని తర్వాత దిల్ రాజు సంస్థలో ఓ సినిమా చేయబోతున్నారు రవితేజ. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నాడట. ఇక దర్శకుడు వివేక్ ఆత్రేయ కూడా లైన్లోనే ఉన్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో కూడా సినిమా ఉంటుందని తెలుస్తున్నది. ఇక రవితేజ కోసం తమిళ దర్శకుడు హరి ఓ కథ సిద్ధం చేశారట. మాస్ అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తున్నది. దర్శకుడు మారుతీ సైతం ఇటీవలే రవితేజకు ఓ కథ వినిపించారట. మొత్తానికి రవితేజ లైనప్ మాత్రం చాలా స్ట్రాంగ్‌గానే ఉంది. అయితే.. వీటికి చెందిన అధికారిక ప్రకటనలు మాత్రం రావాల్సివుంది.



# 12 ఏండ్ల తర్వాత..

ప్రస్తుతం సినిమాలకంటే రాజకీయపరమైన కారణాలతోనే అగ్ర కథానాయిక త్రిష వార్తల్లో నిలుస్తున్నది. తమిళనాడు సీఎం విజయ్ సన్నిహితురాలిగా చలామణి అవుతూ అక్కడి రాజకీయ వర్గాల్లో కూడా ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఇదిలావుండగా త్రిష నటించిన ఓ తమిళ సినిమా 12 ఏండ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. వివరాల్లోకి వెళితే.. అరవింద్‌స్వామితో త్రిష నటించిన 'శతురంగ వట్టై-2' 2014లో చిత్రీకరణ పూర్తిచేసుకుంది. అయితే ఆర్థిక సమస్యల కారణంగా సినిమా విడుదలకు నోచుకోలేదు. ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీకి ఆర్‌వీ నిర్మల్‌కుమార్ దర్శకుడు. హెచ్ వినోద్ కథనందించారు. త్రిష దక్షిణాదిలో అగ్ర కథానాయికగా దూసుపోతున్న రోజుల్లో చేసిన సినిమా కావడంతో ఇప్పటికీ ఆమె అభిమానులు రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం తమిళనాట త్రిషకు ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా కమర్షియల్‌గా వర్కవుట్ అవుతుందని నిర్మాతలు ధీమాతో ఉన్నారట. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తారని సమాచారం.





# మీ అభిమానం వెలకట్టలేనిది

'మూడేళ్లయింది నేను సినిమాలు చేసి. అయినా మీ నుంచి అదే ప్రేమ. వెలకట్టలేని అభిమానం ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. నిర్మాతకు ఎంత స్ట్రెస్ ఉంటుందో ఈ సినిమా ద్వారా తెలిసింది. నిద్రను కూడా దూరం చేసుకొని అంతా ఈ సినిమాకు పనిచేశారు. వారివల్లే ఈ పాత్రను సమర్థవంతంగా పోషించగలిగాను. టెక్నికల్‌గా అన్ని విధాలా సినిమా బావుంటుంది. ఇందులో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయి. పాటలు బావుంటాయి. కచ్చితంగా ఈ బంగారం అందరికీ నచ్చుతుంది' అని అగ్ర నటి సమంత అన్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి నిర్మించిన యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం'. నందినీరెడ్డి దర్శకత్వం వహించిన ఈచిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సమంత మాట్లాడారు. డైరెక్టర్ నందినీరెడ్డి మాట్లాడుతూ 'నా లైఫ్‌లో ఇంతకష్టపడ్డ సినిమా లేదు. టీమ్ వల్లే ఇంత త్వరగా సినిమా చేయగలిగాను. ఈ నెల 19న థియేటర్లలో సమంత విశ్వరూపం చూస్తారు' అని నమ్మకంగా చెప్పారు. ఇంకా సంగీత విధ్వాంసురాలు శోభారాజ్, డి.సురేశ్‌బాబు, రాజ్ నిడుమోరు, డీకే, దేవకట్టా, స్వప్నదత్, వై.రవిశంకర్, శ్రీముఖి, చిన్మయి, రాహుల్ రవీంద్రన్, శ్రీలక్ష్మిలతోపాటు చిత్రబృందమంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PUBLICATIONS. AT M/S SMIL YS ONLINE H.NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500 O70 AND PUBLISHED AT VIPLAV MEDIA PUBLICATIONS. H.NO : 18-7-496 KANDIKAL GATE, UPPUGUDA, HYDERABAD, TELANGANA - 500 053. CEO & CHIEF EDITOR VANGA NAGARAJ REDDY (RAJU), EDITOR VANGA VIPLAV TEJA. PRGI : TGBIL/26/A2289. PHONE NO: +9184990 94183, +9193945 17061